ఆగస్టులో పెరగనున్న యూరియా వినియోగం




# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd

బిజెపి ఆధ్వర్యంలో సర్వ వ్యాప్తి- సర్వస్పర్శ




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 219 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- బుధవారం 06 ఆగస్టు 2025





## ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద

జలప్రవాహానికి నలుగురు మృతి

వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు

సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా

2లో

## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ



రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?

ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ గవాయ్

తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ,ఆగస్టు 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీంకోర్టులో విచారణ ముగిసింది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు మిగతా2లో...




## రాజ్యసభలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది రాక

అధికార పార్టీ తీరుపై మండిపడ్డ సభ్యులు

గందరగోళం మధ్య తొలుత వాయిదా

అమిత్ షా కనుసన్నల్లో నడుస్తోందన్న ఖర్గే



**న్యూఢిల్లీ,ఆగస్టు 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజ్యసభ జరుగుతున్న తీరుపై విపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం అమిత్ షా కనుసన్నల్లో సభను నడుపుతున్నారని మండిపడ్డారు. మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు మిగతా2లో...




## కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

## మరిన్ని సుంకాలు పెంచుతాం

- భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు




## కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్


కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ

అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం

తుమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది

తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్

ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు




**హైదరాబాద్,ఆగస్టు 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్షలు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బులు దంచుకోవడానికీ, ప్రతి పక్షాలపై కేసులు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధ నంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మిగతా2లో...

## ఇవిఎంలపై విశ్వసనీయత పోయింది

- బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు జరపండి
- బీహార్‌తో దీనిని ప్రారంభించండి
- కేంద్ర ఎన్నికల సంఘంతో భేటీలో బిఆర్ఎస్ డిమాండ్




**న్యూఢిల్లీ,ఆగస్టు 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** భార తదేశంలో ఇకపైన జరిగే ప్రతి ఎన్నిక బ్యాలెట్ పేపర్ విధానంలోనే జరగాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు . బ్యాలెట్ విధానాన్ని బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ప్రవేశపె ట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేటీఆర్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ నేతల బృందం కేటీఆర్ నేతృత్వంలో ఈసీ అధికారులతో మిగతా2లో...

## ఆరు లైన్ల రహదారిగా విజయవాడ హైవే

కేంద్రమంత్రి గడ్కరిని కలిసి కోరిన మంత్రి

తమ్ముడికి మంత్రిపదవి ఇప్పించే స్థాయి కాదన్న కోమటిరెడ్డి



**న్యూఢిల్లీ,5 (పిసిడబ్ల్యూ న్యూస్):**మల్కాపూర్ నుంచి విజయవాడ వరకు రహదారిని 4 వరుసల నుంచి 6 వరుసలుగా విస్తరించడంతో పాటు- సర్వీస్ రోడ్లను నిర్మించాలని కేంద్ర గడ్కరీని తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికోరారు. కేంద్ర మంత్రి గడ్కరీతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమావేశ మయ్యారు. వచ్చే వారం ప్రధాన మంత్రితో సమావేశం అవనున్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జాతీయ రహదారుల మంజూరీపై గడ్కరీతో సుదీర్ఘంగా చర్చించారు. మంత్రితోపాటు తెలంగాణ మిగతా2లో...

## “ఆపద మిత్ర” శిక్షణ విజయవంతం”





3 బ్యాచులుగా 300 మందికి శిక్షణ

డిస్టిక్ రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు

**కరీంనగర్,ఆగస్టు 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** విపత్తు సమయంలో ప్రజలను ర క్షించేందుకు కరీంనగర్ జిల్లాలో మూడు బ్యాచీలుగా సుమారు 300 మందికి “ ఆపదమిత్ర “ శిక్షణ ఇచ్చామని, రాష్ట్రంలో మొట్టమొదటగా కరీంనగర్ జిల్లాలో శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు.కరీంనగర్ బిసి స్టడీ సర్కిల్ లో విపత్తుల నిర్వహణ విభాగం ఆధ్వర్యంలో ఆపదమిత్ర మూడవ దఫా శిక్షణ ముగింపు కార్యక్రమానికి డిఆర్వో హాజరయ్యారు. ఈ సందర్భ ంగా అయన మాట్లాడుతూ జిల్లాలోని కళాశాల విద్యార్థులు, ఎన్ సి సి వాలంటీర్లు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో పాటు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 300 మంది వాలంటీర్లకు మూడు దఫాలుగా 12 రోజులు శిక్షణ ఇచ్చి విజయవంతంగా పూర్తి చేశామని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, అగ్ని ప్రమాదాలు, వరదలు, రోడ్డు ప్రమాదాలు తదితర ఆపద సమయాల్లో ఈ వాలంటీర్లు ముందుంటారని, ప్రజల ప్రాణాలను రక్షిస్తారని తెలిపారు. జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎంతటి విపత్తునైనా ఎదుర్కొనే విధంగా ఈ శిక్షణను ఇచ్చామని తెలిపారు. మెడికల్, ఫారెస్ట్, ఎక్సైజ్, పోలీస్, సైబర్, ఫైర్, రూరల్, అగ్రికల్చర్ తదితర శాఖల ఆధ్వర్యంలో ఆపదమిత్ర వాలంటీర్లు పకడ్బందీ శిక్షణ పొందారని అన్నారు. గ్రామాలు, పట్టణాల్లో విపత్తుల కారణంగా పరిస్థితులు చేయి దాటినప్పుడు వీరి శిక్షణ ఉపయోగపడు తుందని తెలిపారు. కఠిన శిక్షణ పొంది న ఆపద మిత్రులు అన్నివేళలా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆపదమిత్ర వాలంటీర్ల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# తెలంగాణ స్థానికతపై సుప్రీంలో విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వినిపించారు. రెండేళ్లు బయట ప్రాంతంలో చదువుకోవడానికి వెళితే తప్పేంటని విచారణ సందర్భంగా సీజేఐ ప్రశ్నించారు. పదేళ్లు స్థానికంగా ఉండి.. రెండేళ్లు బయటకు వెళితే స్థానికత ఎలా కోల్పోతారని ప్రశ్నించారు. 2014లో నిబంధనలు తీసుకొచ్చారు.. అప్పుడు ఈ రెండు, నాలుగేళ్ల సమయం గురించి అందులో ప్రస్తావించారా అని ధర్మాసనం ప్రశ్నించింది. 2024లో తీసుకొచ్చిన నిబంధనను 2028కి వర్తింపజేస్తే సరిపోతుందని సీజేఐ ధర్మాసనం అభిప్రాయపడింది. స్థానికత నిబంధనల కారణంగా తెలంగాణ విద్యార్థుల హక్కులకు అన్యాయం జరగకూడదని వాదనల సందర్భంగా సీజేఐ అభిప్రాయం వ్యక్తం చేశారు. కోటా, దుబాయ్ లాంటి ప్రాంతాలకు చదువుకోవడానికి వెళ్లిన విద్యార్థులకు స్థానికత వర్తించదంటే ఎలా? ఒక విద్యార్థి తెలంగాణలో పుట్టి పెరిగి.. రెండేళ్లు బయట చదువుకున్నంత మాత్రాన కోటా వర్తించదంటే ఎలా? ప్రతి విద్యార్థి 371డి అధికరణం గురించి తెలుసు కోవాలన్నట్టుగా మీ వాదనలు ఉన్నాయి. నిరక్ష రాస్యులైన తల్లిదండ్రులు ఉంటే.. 8వ తరగతిలోనే రాజ్యాంగం గురించి తెలుసుకోవాలన్న విధంగా మీ వాదనలు ఉన్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. పలు రాష్ట్రాల్లోస్థానిక వ్యవహారం పలు విధాలుగా ఉందని రాష్ట్రప్రభుత్వం తరఫు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ అన్నారు. పలు రాష్ట్రాల్లో స్థానికత వ్యవహారం పలు విధాలుగా ఉందన్న రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ. అస్సాంలో 7 సంవత్సరాల నిబంధన ఉందని గుర్తు చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో పేద, మధ్యతరగతి వాళ్లకు జరుగుతున్న ఉపయోగాన్ని విస్తృత కోణం నుంచి చూడాలని, అందుకు తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని సింఘ్వీ కోరారు. వాదనల అనంతరం తీర్పు రిజర్వు చేస్తున్నట్టు సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం తెలిపింది.

# కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూత

**న్యూఢిల్లీ, 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**జమ్మూకశ్మీర్ (మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందినట్లు– సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆయన నివాసాల్లో సోదాలు జరిపి, సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అస్వస్థతకు గురైన సత్యపాల్ మాలిక్ ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది. ఆగస్టు 23, 2018 నుంచి అక్టోబర్ 30, 2019 వరకు జమ్మూకశ్మీర్ గవర్నర్‌గా సత్యపాల్ మాలిక్ పనిచేశారు. ఆ సమయంలో ఓ పవర్ ప్రాజెక్ట్ టెండర్ల పక్రియలో అవినీతి జరిగిందని ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ కేసులో మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌పై సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేసింది. తాజాగా ఆయన నివాసాల్లో సోదాలు జరిపిన సీబీఐ.. మరో ఐదుగురి పేర్లను ఛార్జిషీటులో పేర్కొంది. దీనిపై 'ఎక్స్' వేదికగా స్పందించిన ఆయన.. ప్రస్తుతం తాను ఆసుపత్రిలో ఉన్నానని, ఎవరితో మాట్లాడే పరిస్థితిలో లేనన్నారు. అనేకమంది శ్రేయోభిలాషుల నుంచి ఫోన్లు వస్తున్నాయని, వాళ్లతో మాట్లాడలేకపోతున్నానని పేర్కొన్నారు.

# మరిన్ని సుంకాలు పెంచుతాం:భారత్‌కు ట్రంప్ హెచ్చరికలు

**వాషింగ్టన్, 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ట్రంప్ విధించిన 25 శాతం సుంకాల నిర్ణయం అమలులోకి వచ్చింది. 6వ తేదీ నుంచి భారతీయ సరుకులపై ఈ సుంకాల వసూళ్లు ఆరంభం అవుతాయి. అయితే మరోసారి ట్రంప్ సుంకాల పెంపు విషయంలో మరోసారి కఠిన నిర్ణయం తీసుకున్నారు. రానున్న 24 గంటల్లో భారత్‌పై సుంకాలను గణనీయంగా పెంచుతామని ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ తెలిపారు. ఆమెరికాకు భారత్ మంచి వాణిజ్య భాగస్వామి కాదని అన్నారు. అమెరికాతో భారత్ పెద్ద ఎత్తున వ్యాపారం నిర్వహిస్తుంది.. కానీ, అమెరికా మాత్రం భారత్‌తో వ్యాపారం చేయదని స్పష్టం చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేస్తోందని.. తద్వారా ఉక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందని ఆక్రోశాన్ని వెళ్లగక్కారు.

# ఇవిఎంలపై విశ్వసనీయత పోయింది

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం అయింది. దేశంలో ఎన్నికల వ్యవస్థ, నూతన సంస్కరణలు, ఎన్నికల నియమావళి వంటి అంశాలపై కేంద్ర ఎన్నికల సంఘం దేశంలోని అన్ని రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహి స్తుంది. అందులో భాగంగానే టిఆర్ఎస్ పార్టీని సమావేశానికి ఆహ్వానించింది. కేంద్ర ఎన్నికల సంఘంతో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ బృందం పలు కీలక అంశాలను ప్రస్తావించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో దేశాలు బ్యాలెట్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తున్నాయని గుర్తుచేసింది.. భారత్ లో ఈవీఎంల ద్వారా జరుగుతున్న ఎన్నికల పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్న పరిస్థితుల్లో, ఈవీఎంలను పక్కనపెట్టి బ్యాలెట్ విధానాన్ని తీసుకురావాలని కోరారు. నవంబర్ లో జరిగే బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు– కేటీ–ఆర్ తెలిపారు. అంతేకాదు ఎన్నికలు వస్తే చాలు రాజకీయ పార్టీలు అడ్డగోలు వాగ్దానాలు చేస్తున్నాయని, వాటిని అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోతే చర్యలు కూడా తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని బిఆర్ఎస్ కోరింది. మరోపక్క బీహార్ లో జరిగిన ఓట్ల జాబితా సమగ్ర సర్వేపై కూడా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించినట్టు– తెలిపారు. ముఖ్యంగా ఓట్లు– తొలగించేటటువంటి పక్రియను బూత్ స్థాయి నుంచి అన్ని రాజకీయ పార్టీలను అఖిల పక్షంగా ఏర్పాటు– చేసి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనర్హుడికి ఒక ఓటు– వచ్చినా సరే, ఏ ఒక్క అర్హుడు కూడా ఓటు– కోల్పో వద్దన్నారు కేటీ–ఆర్. ఎన్నికల గుర్తులు నుంచి తమ పార్టీ సింబల్ అయిన కార్ గుర్తును పోలి ఉన్న గుర్తులను తక్షణమే తొలగించాలని.. గతంలో జరిగి న పలు ఎన్నికల్లో పోలివున్న గుర్తులవల్ల తమ పార్టీ అభ్యర్థులు నష్టపోయారని కేటీఆర్ గుర్తు చేశారు..

# ఆరు లైన్ల రహదారిగా విజయవాడ హైవే

(మొదటి పేజీ తరువాయి)



ఎంపీలు పాల్గొన్నారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ భవన్ నిర్మాణం గురించి ప్రయత్నాలు చేస్తున్నాం.. ప్లాన్స్ జరుగుతున్నాయన్నారు. పటౌడీ హౌస్ లో రెండు నెలల్లో పనులు మొదలు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఢిల్లీలో అనుమతుల కోసం కొంత ఆలస్యం అవుతోందన్నారు. రాజగోపాల్ రెడ్డి ఎపిసోడ్ పై మంత్రి స్పందించారు. నేను మా సోదరుడికి మంత్రి పదవి ఇప్పించే స్టేజ్ లో లేను. కేంద్ర పెద్దలు మాటిచ్చిన విషయం నాకు తెలియదు. నా చేతుల్లో ఏం లేదు. అధిష్టానం, ముఖ్యమంత్రి మంత్రి పదవుల విషయంలో నిర్ణయాలు తీసుకుంటారు. నేను ఢిల్లీకి రాలేదు. మంత్రి పదవి అడగలేదు అని స్పష్టం చేశారు. తెలుగు సినీ పరిశ్రమలో కార్మికుల 30శాతం వేతన పెంపు డిమాండ్‌తో జరుగుతున్న సమ్మె వివాదంపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రముఖ నిర్మాత దిల్ రాజుకు బాధ్యతలు అప్పగించినట్లు– ఆయన తెలిపారు. కార్మికుల డిమాండ్లపై చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన సూచించారు. కార్మికులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌లో బతకాలంటే జీతాలు పెరగాలి. ఢిల్లీ పర్యటన తర్వాత నేను కార్మికులతో నేరుగా మాట్లాడతాను. ఈ అంశాలన్నిటినీ దిల్ రాజుకు అప్పగించాము. ఆయన ప్రొడ్యూసర్ కౌన్సిల్‌తో చర్చలు జరుపుతున్నారుని వెల్లడించారు. ఆయన మరింత మాట్లాడుతూ, 'పాన్ ఇండియా సినిమాలు తీస్తున్నారు. టికెట్ ధరలు పెంచేందుకు మేము అనుమతులు ఇస్తున్నాము. కాబట్టి, కార్మికులు అడుగుతున్న డిమాండ్లపై చర్చించి, నిర్మాతలు తగిన నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు.

# ఉత్తరాఖండ్‌లో ఆకస్మిక వరదలు

- ధరాలి గ్రామంపై విరుచుకుపడ్డ వరద
- జలప్రవాహానికి నలుగురు మృతి
- వెంటనే రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు
- సిఎం పుష్కర్ సింగ్ ధామితో ప్రధాని, హోంమంత్రి ఆరా



**డెహ్రాడూన్,ఆగస్టు 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో మెరుపు వరదలు బీభత్సం సృష్టించాయి. ఇక్కడి ధరాలీ గ్రామంపై జల ప్రవాహం విరుచుకుపడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు నలుగురు మృతి చెందినట్లు సమాచారం. దాదాపు 50 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకుని ఉంటారని, 20–25 హోటళ్లు, నివాసాలు కొట్టుకుపోయి ఉండొచ్చని స్థానికులు పేర్కొంటు–న్నారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. కుంభవృష్టి కారణంగా ఎగువ ప్రాంతమైన ఖీర్‌గఢ్ నుంచి మెరుపు వరదలు సంభవించి నట్లు సమాచారం. ఈ ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఎస్‌డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యల కోసం ఉత్తరాఖండ్ ప్రభుత్వం భారత సైన్యాన్ని అప్రమత్తం చేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఐటీబీపీ బృందాలు ఘటనా స్థలానికి బయల్దేరి రంగంలోకి దిగినట్లు– సమాచారం. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యల విషయంలో సీనియర్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు– వెల్లడించారు. ఉత్తరకాశీ ప్రాంతంలోని ధరాలీలో కుండపోత వర్షాల వల్ల భారీ నష్టం జరిగిందనే వార్త చాలా బాధాకరమన్నారు. ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్, జిల్లా యంత్రాంగం, సంబంధిత అధికార బృందాలు యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యల్లో నిమగ్నమై పనిచేస్తున్నాయని తెలిపారు. ధరాలీ గ్రామం సమీపంలోని ఖీర్‌గఢ్ నదీ పరివాహక ప్రదేశంలో భారీ వర్షం కారణంగా నీరు నిలిచింది. ఇది ఒక్కసారిగా ధరాలీ మార్కెట్ ప్రదేశంపై విరుచుకుపడింది. ఆగస్టు 10వ తేదీ వరకు ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే వాతావరణ శాఖ హెచ్చరించింది. తాజాగా చోటు–చేసుకున్న మెరుపు వరదల్లో 20 నుంచి 25 హోటళ్లు, హోమ్‌స్టేలు కొట్టు–కుపోయాయి. అతి తక్కువ సమయంలో అత్యంత తీవ్రమైన వర్షపాతం నమోదు కావడాన్ని క్లౌడ్ బరస్ట్ అంటారు. ముఖ్యంగా గంటలోపు 20 నుంచి 30 కిలోమీటర్ల పరిధిలో 10 సెంటీ–మీటర్లకు పైగా వర్షం కురిస్తే దానిని క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటు–ంటారు. ఇక 5 సెంటీ–మీటర్ల కంటే తక్కువ ఉంటే వాటిని మినీ క్లౌడ్ బరస్ట్‌గా పేర్కొంటాం. ఇటు–వంటి వర్షాలు సాధారణంగా పర్వతాలు, కొండ ప్రదేశాల్లో కురుస్తుంటాయి. ముఖ్యంగా హిమాలయాల్లో తరచూ వీటిని చూడొచ్చు. భారీ ప్రాణ, ఆస్తి నష్టాలకు దారితీసే ఈ క్లౌడ్‌బరస్ట్‌లు గతంలోనూ చోటు చేసుకొన్నాయి.

# రాజ్యసభలో సిఐఎస్ఎఫ్ సిబ్బంది రాక

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. పార్లమెంట్ ఉభయసభల్లోనూ ప్రభుత్వ కార్య కలాపాలను నిర్వహిస్తుండడం, ప్రతిపక్షాల గొంతులను అణచివేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇంతకు ముందు ఛైర్మన్ స్థానంలో ఉన్నవారు ప్రతిపక్షాలు ప్రశ్నలు అడగడం కూడా సమావేశాల్లో భాగమే అని భావించేవారన్నారు. కానీ ప్రస్తుతం సభల్లో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వకుండా తమ ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నారంటూ మండిపడ్డారు. హోంమంత్రి అమిత్‌షా సూచనల ప్రకారం సభలో నడుచుకుంటు న్నారని.. అసలు సభను నడిపిస్తున్నది మీరా లేక అమిత్ షా నా? అని డిప్యూటీ– ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్‌ను ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలపై హరివంశ్ నారాయణ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షుడు తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు సీఐఎస్ఎఫ్ సిబ్బందిని సభలోకి తీసుకువచ్చారని.. వారు ప్రతిపక్ష నేతలను తమ ప్రజాస్వామ్య హక్కులు వినియోగించుకోకుండా నిరోధిస్తున్నారని ఆరోపిస్తూ ప్రతిపక్ష నేతలు రాజ్యసభలో గందరగోళం సృష్టించారు. వారి వాదనను హరివంశ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు తోసిపుచ్చారు. ప్రతిపక్ష నేతలు సభను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని రిజిజు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రాజ్యసభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. రాజ్యసభలో సీఐఎస్ఎఫ్ సిబ్బందిని మోహరించారని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై కేంద్రమంత్రి జేపీ నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షాలు ఎలా వ్యవహరించాలనే విషయాన్ని తాను చాలాసార్లు ఈ వ్యక్తులకు చెప్పినప్పటికీ వారు తమ తీరు మార్చుకోవట్లేదని మండిపడ్డారు. తాను దాదాపు 40 ఏళ్లకు పైగా ప్రతిపక్షంలో ఉన్నానని.. ప్రతిపక్ష స్థానాల్లో ఉన్న నేతలు ఎలా ప్రవర్తించాలో నేర్చుకోవాలంటే తన దగ్గర ట్యూషన్ చెప్పించుకోవాలని విపక్ష నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఎందుకంటే వారు ఆ స్థానంలో కేవలం పదేళ్లు మాత్రమే ఉన్నారని మరో 40 ఏళ్లు అక్కడే ఉండాలి కాబట్టి ఇటువంటి విషయాలు నేర్చుకోవాలని చురకలు అంటించారు

# కాళేశ్వరం కక్షసాధింపు కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు. అసలు 650 పేజీల రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెట్టండి, చీల్చి చెండాడుతాం అని అన్నారు. కమిషన్ ఇచ్చిన నివేదికలో కేంద్ర ప్రభుత్వాన్నే తప్పు పట్టినట్లు ఉందని హరీష్ విమర్శించారు. కమిషన్ ఒకవైపే విని ఇచ్చిన రిపోర్ట్ ఇది. ఇది ట్రాష్, బేస్‌లెస్. గతంలో ఇందిరా గాంధీ, చంద్రబాబు మీద వచ్చిన రిపోర్టులు న్యాయస్థానాల్లో నిలబడలేదు. ఇవి కూడా నిలబడవని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయని అని హరీష్ స్పష్టం చేశారు. కేసీఆర్‌ను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేందుకే ఈ చర్యలు తీసుకుంటున్నారు. కానీ నిజం ఏమిటంటే, సర్ ఆర్థర్ కాటన్‌ను ఎలా పూజిస్తారో, భవిష్యత్తులో కేసీఆర్‌ను కూడా అలాగే పూజిస్తారు. సీఎం రేవంత్‌కీ ఇది తెలుసు. అందుకే మొన్న గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టాడని అన్నారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్టు పెట్టడమే కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని హరీష్ ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు మూడు సార్లు దెబ్బతిన్నా అక్కడకు ఎన్డీఎస్‌ఏ వెళ్లలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని కాళేశ్వరం కమిషన్ నివేదిక బయటపెట్టారు. కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ పిలవదు అని మొదట అన్నారు..ఆ తర్వాత రాత్రికి రాత్రే కమిషన్ గడువు పెంచారు. పూర్తి నివేదిక బయటపెట్టి అసెంబ్లీలో చర్చ పెడితే... చీల్చి చెండాడుతాం. నచ్చిన పేరాలు లీకులు... నచ్చని నాయకుల్ని బాధ్యులు చేసినట్లు– ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇచ్చింది, నివేదిక నిజమైతే కేంద్ర ప్రభుత్వాన్ని, అధికారుల్ని తప్పుపట్టినట్లే. ఒక వైపే చూసి, ఒక వైపే విని, ఒక వైపే నిల్చుని ఇచ్చిన నివేదికలా కనిపిస్తోంది. నివేదిక ఒక ట్రాష్.. ఆధారాలు లేని ఆరోపణలు. ప్రాజెక్టుపై ఒక సీఎం సమీక్ష చేయడం ఆయన బాధ్యత.. రాజకీయ జోక్యం ఎలా అవుతుంది? చరిత్రలో ఇలాంటి కమిషన్లు చాలా వచ్చాయి.. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చే నివేదికలు న్యాయస్థానాలు, ప్రజా క్షేత్రంలో నిలబడవు. రైతుల ప్రయోజనాలు ఫణంగా పెట్టి కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. తుమ్మిడి హట్టిని కాంగ్రెస్ ఏ ప్రాతిపదికన చేపట్టిందని ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్లకు ఒప్పందం చేసుకొని ఉంటే రాజీనామా చేస్తానని ఉత్తమ్ కుమార్ రెడ్డికి కేసీఆర్ సవాల్ చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది? ఒక్క ఎకరాకు అయినా నీళ్లు ఇచ్చారా? రెండేళ్లలో దిల్లీకి కమిషన్లు మోశారు.. ప్రతిపక్షాలపై కేసులు, కమిషన్లు తప్ప ఏమీ చేయలేదు. వచ్చే మూడేళ్లు కూడా ఈ ప్రభుత్వం చేసేది ఇదే. కాళేశ్వరంను పడావు పెట్టి బనకచర్లకు నీరు పోవాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన. ముమ్మాటికీ తెలంగాణకు వరప్రదాయని కాళేశ్వరం ప్రాజెక్టు...ఈ విషయం రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. కాళేశ్వరం కూలిందని ఓ వైపు అంటారు..మరోవైపు మూసీకి గోదావరి జలాలు తీసుకొస్తామని ఎలా చెబుతారని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ఆగస్టులో పెరగనున్న యూరియా వినియోగం

## మరో 3 లక్షల మెట్రిక్ టన్నులయూరియా అవసరం

## వెంటనే విడుదల చేయాలని కేంద్రానికి మంత్రి తుమ్మల లేఖ



**హైదరాబాద్, ఆగస్టు 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఆగస్టు నెలలో యూరియా వినియోగం ఎక్కువగా ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రానికి తగినంత యూరియా సరఫరా చేయా లని కేంద్రానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ నెలలో ధాన్యం, పత్తి, మక్క వంటి పంటలకు యూరియాను పైపాటు–గా వాడుతారని, ఇలాంటి పరిస్థితులలో యూరియా సరఫరాలో ఎలాంటి ఆలస్యం తలెత్తిన పంటల దిగుబడులపై తీవ్రమైన ప్రభావం పడే అవకాశముందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేవలం 1.09 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయ న్నారు. అయితే, ఆగస్టు నెలలో పంటల అత్యధిక యూరియా వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని కనీసం 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమవుతో ందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. గత ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రాష్ట్రానికి 6.60 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 4.51 లక్షల మెట్రిక్ టన్నుల సరఫరామాత్రమే జరిగిందన్నారు. ఇదే సమయంలో ఏప్రిల్ ప్రారంభం నాటి నిల్వలు కూడా వాడుకొని 5.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు విక్రయించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు నెలకు రాష్ట్రానికి 1.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించి, అందులో 1.31 లక్షల మెట్రిక్ టన్నులు దేశీయంగా, 0.39 లక్షల మెట్రిక్ టన్నులు దిగుమతి ద్వారా ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో దిగుమతిగా రావాల్సిన యూరియాకు సంబంధించి షిప్ మెంట్ వివరాలు ఇంకా రాలేదని మంత్రి అన్నారు. అంతేకాకుండా దేశీయ సంస్థల నుండి 11,000 మెట్రిక్ టన్నులు, ఇతరత్రా 7,000 మెట్రిక్ టన్నులు ఆగస్టులో ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, వారు సరఫరా చేయలేమని తెలియజేసిన ట్టు– పేర్కొన్నారు. ఏప్రిల్ నుండి జులై వరకు రాష్ట్రానికి రావాల్సిన యూరియాలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు కొరత ఏర్పడిందని, ఈ విషయంలో కేంద్ర రసాయనాలు, ఎరువులు శాఖ మంత్రి జెపి నడ్డా తక్షణ చర్యలు తీసుకోవాలని లేఖ ద్వారా కోరారు. అదేవిధంగా ఈ ఆగస్టులో సరఫరా చేయలేమని చెప్పినందువల్ల ఏర్పడిన 18,000 మెట్రిక్ టన్నుల కొరతను భర్తీ చేయాలని అన్నారు. ఆగస్టు నెలలో కేటాయించిన విధంగా రాష్ట్రానికి దిగుమతి ద్వారా అందాల్సిన 39,600 మెట్రిక్ టన్నుల యూరియాను ఈ నెల 20వ తేదీకి ముందు రాష్ట్రానికి చేరే నౌకల ద్వారా ఇవ్వాలని అన్నారు. దాంతో పాటు– ఏప్రిల్ నుండి జూలై మధ్య ఏర్పడిన 2.10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కొరతను కూడా ఆగస్టు నెలలో మంజూరు చేయాలని లేఖ ద్వారా అభ్యర్థించారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగు అవుతున్న పంటలకు యూరియా లభ్యత నిరవధికంగా ఉండేలా చూసేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి

- వినతి పత్రాలతో వివరిస్తే పని కాదు
- కమిషనర్ స్వయంగా కాలనీకి ఆహ్వానించిన మాజీ కౌన్సిలర్
- కొరితగతిన పనులను పరిష్కరిస్తామన్న కమిషనర్






**పరకాల, ఆగస్టు 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల పురపాలక సంఘం తొమ్మిదో వార్డ్ మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి పరకాల పట్టణంలోని ప్రజల సమస్యలపై వార్డు ప్రజల శ్రేయస్సు దృష్ట్యా పలుమార్లు పురపాలక సంఘం కమిషనర్కి వినతిపత్రం సమర్పిస్తూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ విన్న వించుకున్న నేపథ్యంలో గత పాలకులు చూద్దాం చేద్దాం అని సమస్యను దాటి వేయడం తప్ప చేసింది ఏమీ లేదంటూ. పరకాల పట్టణంలోనే పలు సమస్యలకు పెట్టింది పేరైన తొమ్మిదో వార్డ్ ను కమిషనర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని విన్నవించడం తో పరకాల పురపాలక సంఘం కమిషనర్ మంగళవారం రోజున తొమ్మిదవ వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో పురపాలక సంఘం అధికారులతో కమీషనర్ శ్రీనివాస కాలనీలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ స్వయంగా వీక్షించడం జరిగింది. కాలనీలో డ్రైనేజీ సమస్య రోడ్ల సమస్య వర్షాకాలం వచ్చిందంటే కాలనీలలో ని కాలనీవాసులు ప్రజలు ఇండ్లలో నుండి బయటికి కాలు పెట్టలేని పరిస్థితి. వర్షాకాలంలో ముంపుకు గురై ప్రజలు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు అనేవారు ప్రజలను కాలనీవాసులను పరామర్శించుటకు ఫోటోలు దిగి పేపర్లో వార్తలు వేసుకోవడం తప్ప కాలనీకి ఒరిగింది ఏమీ లేదంటూ మాజీ కౌన్సిలర్ పూర్ణాచారి సమక్షంలో కాలనీవాసులు వాపోయారు. ఇప్పటి కైనా మా కాలనీలోని సమస్యలు పరిష్కరించి కాలనీ వాసులను ఆదుకోవాలని తొమ్మిదో వార్డ్ ప్రజలు కోరడమైనది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలి



### హనుమకొండ జిల్లాలోని పెంబర్తి, వీర నారాయణపూర్ గ్రామాల్లో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్





**హన్మకొండ ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హన్మకొండ జిల్లాలో పైలట్ గ్రామాలైన హసన్ పర్తి మండలం పెంబర్తి, ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ లో పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలెక్టర్ మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి గురించి కలెక్టర్ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఇల్లు మొదలు పెట్టని, బేస్మెంట్ వరకు వచ్చి ఆగిన ఇండ్ల వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టి ఆరు నెలలు అవుతుందని, ఇంకా ఇండ్ల నిర్మాణ పనులు నెమ్మదిగా సాగడం సరైంది కాదన్నారు. నిర్మాణ పనులు వేగంగా సాగాలని లబ్ధిదారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం రూ. 5 లక్షలను మంజూరు చేస్తుందని, వివిధ దశలకు ప్రభుత్వం అంది స్తున్నందున లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన ఇండ్ల నిర్మాణ పనులు మరింత ముందుకు సాగాలని, లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులు అలాగే నిలిపి వేస్తే తదుపరి చర్యలు తీసుకుంటా మన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు ముందుకు సాగకపోతే వాటిని క్యాన్సిల్ చేసి తదుపరి జాబితాలోని అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామన్నారు. లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధార్థ నాయక్, ఎల్కతుర్తి తహసీల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో రవి, ఇతర అధికారులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై యువతకు ఒక రోజు వర్క్ షాప్





**హన్మకొండ ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** మేరా యువ భారత్ (నెహ్రూ యువ కేంద్ర) వరంగల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాల పై యువతకు ఒక రోజు వర్క్ షాప్ ను హనుమకొండ న్యూ బస్టాండ్ సమీపం లోని లక్ష్మీపురలో మేరా యువ భారత్ సమావేశపు హాలులో నిర్వహించడం జరిగింది. అతిథులచే వివేకానంద చిత్రపటానికి పూలమాలతో అలంకరించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హనుమకొండ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ స్వయం ఉపాధితో ఎదగాలనుకునే వారు మరియు భవిష్యత్తులో వ్యాపారం చేయదలచుకున్న వారు ఆ రంగానికి సంబంధించిన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని జిల్లా పరిశ్రమల శాఖ అందిస్తున్న పీఎం సెల్ఫ్ ఎంప్లాయిమెంట్, స్టార్టప్ ఇండియా,18 రకాల వృత్తులు గల వారికి పీఎం విశ్వకర్మ పథకాల ద్వారా ఉపాధి పొందాలని పిలుపునిచ్చారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జన్ను మహేందర్ మాట్లాడుతూ కేవలం ప్రభుత్వ ఉద్యోగాల వైపే చూడకుండా, ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తెలుసుకొని ఆసక్తి ఉన్న రంగంలో పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి యువత తయారు కావాలని చెప్పారు. బ్యాంకింగ్స్ ద్వారా అందిస్తున్న సుకన్య సమృద్ధి యోజన పీఎం జీవనజ్యోతి యోజన పీఎం సురక్ష బీమా యోజన ముద్ర లోన్స్, పీఎం ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనశిక్షణ సంస్థాన్ జిల్లా డైరెక్టర్ ఖాజా మసీయుద్దీన్ మాట్లాడుతూ టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, కంప్యూటర్స్ కోర్సులలో నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించుటకు దోహదం చేస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షులు మరియు కేయూ పాలకమండలి సభ్యులు డాక్టర్ అనిత రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు అవకాశాలు ఉన్న అవగాహన లేక వెనుకబడి పోతున్నారని, స్వయం ఉపాధి పథకాల గురించి తెలుసుకొని జీవితంలో ఎదగాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న వివిధ పథకాల గురించి ప్రభుత్వ శాఖల వారిగా యువతకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ట్రైనీస్, జన శిక్షణ సంస్థల్లో శిక్షణ పొందుతున్న వివిధ కోర్సుల ట్రైనీస్, ప్రథమ్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ లో శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ యువకుల ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సయ్యద్ ఈక్వతాబర్, రథం ఫౌండేషన్ ప్రతినిధి సంతోష్ కుమార్, మేరా యువ భారత్ సూపరిండెంట్ భానోతు దేవిలాల్ లు పాల్గొన్నారు.

# సఖి అవగాహన కార్యక్రమం



**హన్మకొండ ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ నయీమ్ నగర్ (తేజస్విని లేడీస్ హాస్టల్) లో మహిళ శిశు సంక్షేమ శాఖ మరియు సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సఖి ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను తెలియజేయుట కు సఖి అడ్మిన్ హైమావతి, కేస్ వర్కర్ అనూష, పాల్గొని సఖి సెంటర్ ముఖ్య ఉద్దేశాలు మరియు అందించిన సేవలను వివరించడం జరిగింది. ఐదు రకాల సేవల గురించి తెలుపుతూ కౌన్సిలింగ్, సహాయం, వైద్య సహాయం, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి న్యాయ సహాయం, ఐదు రకాల సేవల గురించి తెలుపుతూ చట్టాలపై ప్రతి ఒక్క మహిళలకు అవగాహన ఉండాలని చెప్పడం జరిగింది. సఖి సెంటర్ ముఖ్య ఉద్దేశాలు తెలుపుతూ గృహ హింస, లైంగిక వేధింపులు, పని చేసే చోట వేధింపులు, అత్యాచారాలు, ఇలా ంటి రక్షణ పొందడానికి సఖి సెంటర్ పని చేస్తుందని చెప్పడం జరిగింది సఖి సెంటర్ సిబ్బంది 24 గంటలు పని చేస్తామని సమస్య ఉన్నప్పుడు 181 మహిళ హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేయడం ద్వారా తక్షణ సహాయం రక్షణ లభిస్తుందని అదే విధంగా 08702452112, 7382983088 అనే నెంబర్ లకు కాల్ చేయడం ద్వారా బాధిత మహిళలకు సహాయం అందించ బడుతుంది అని తెలిపారు. ఈ సదస్సులో విద్యార్థులు మరియు ఆల్ స్టాఫ్ పాల్గొన్నడం జరిగింది.

# బిజెపి ఆధ్వర్యంలో సర్వ వ్యాప్తి- సర్వస్పర్శ





**పరకాల, ఆగస్టు 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో "సర్వవ్యాప్తి - సర్వస్పర్శ" కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి బిజెపి ప్రతి గడపకు బూత్ అధ్యక్షుడు కార్యక్రమానికి సంబంధించి మంగళవారం రోజు భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ కార్యాలయంలోవర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ మాట్లాడుతూ పరకాల పట్టణ లోని ప్రతి పోలింగ్ బూత్ లలోని ప్రతి ఇంటికి బూత్ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు వెళ్లి. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై, గత టిఆర్ఎస్ ప్రభుత్వం పోరుగడ్డ పరకాలకు చేసిన అన్యాయంపై ప్రజలకు వివరించాలన్నారు. పరకాల పట్టణ ప్రజలు భారతీయ జనతా వైపై చూస్తున్నారని భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాట పటిమ గల పార్టీ అని ప్రజలు విశ్వసిస్తున్నారని, ఎవరు ఎన్ని ఎత్తుగడలు వేసిన రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పరకాల మున్సిపాలిటీ పై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. ఈ క్రమంలో పట్టణ ప్రధాన సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, జిల్లా నాయకులు కుక్కల విజయ్ కుమార్, పావుశెట్టి శ్రీనివాస్, పట్టణ నాయకులు మిడిదొడ్డి నరేష్, పావుశెట్టి సునీత, దారుణ సునీల్ కుమార్, దంచనాదుల కిరణ్, వెనిశెట్టి శారద మరియు బూత్ అధ్యక్షులు మరాఠీ నరసింగరావు, ఆకుల శ్రీధర్, ముత్యాల దేవేందర్, వెల్దండి హేమంత్, సంఘ నరేష్, పిట్ట కిషోర్, దాసరి వెంకటేశ్వర్లు, సారంగ నరేష్ ,సదా మధుకర్, పల్లవైన భద్రయ్య, ఉడుత చిరంజీవి, కృపాకర్ రెడ్డి, బొచ్చు నరేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ



**చిట్యాల, ఆగస్టు 5(పీసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన. పెండ్లి రవి ఇటీవల మరణించగా వారి నివాసాలకు వెళ్లి. చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన కంచు చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం. అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు గజ్జి రవి, యూత్ అధ్యక్షుడు రాంబాబు, చిట్యాల టౌన్ యూత్ అధ్యక్షులు అల్లం రాజు, కొత్తపల్లి రాము. గోపగాని శివకృష్ణ, గోల్కొండ మహేష్, ఎలగొండ చిరంజీవి, గోపగాని వెంకటేశ్వర్లు, నీరటి నారాయణ, నాగిరెడ్డి శంకర్, కంచు తిరుపతి, గొర్రెటి ఓదెలు, గద్దల తిరుపతి, జన్నె జనార్ధన్, కలవేన ప్రవీణ్, నగరపు సాయి తదితరులు పాల్గొన్నారు..


# ఎంజిఎం ఆసుపత్రిలో మార్చురీ కమ్ ఫ్రీజర్ల మరమ్మత్తులు ప్రారంభం

### శవాల నిర్వహణకు ఆధునిక సౌకర్యాల కొరకు నిధుల మంజూరు చేసిన కలెక్టర్



**హన్మకొండ ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** ఎం జి ఎం ప్రభుత్వ ఆసుపత్రి లో శవాల నిర్వహణకు మరింత సౌకర్యంగా ఉండేందుకు, మార్చురీ విభాగంలో మార్చురీ కమ్ ఫ్రీజర్ల మరమ్మతుల పనులు ప్రారంభమైనట్లు ఎంజిఎం పర్యవేక్షకులు కిషోర్ నేడోక ప్రకటన లో తెలిపారు. గత కొన్ని రోజులుగా ఫ్రీజర్లు పని చేయక శవాలను భద్ర పర్చుటకు ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రత్యేక దృష్టి సారించి రూ 4.95 లక్షల ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ పనులను సర్ఫ్ సైంటిఫిక్ వారు చేయడంతో పాటు ఒక సంవత్సర కాలం నిర్వహణ (మెయింటెనెన్స్) చేస్తారని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు, ఆసుపత్రిలో రోజు రోజుకీ పెరుగుతున్న శవాల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని, మార్చురీ విభాగంలో శవాల భద్రతతో కూడిన నిర్వహణ కోసం మార్చురీ కమ్ ఫ్రీజర్ల ఏర్పాటు చేయడం, అవసరమైన పునర్నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఆసుపత్రికి వచ్చే బాధిత కుటుంబాలకు మరింత మానవీయంగా సేవలందించేందుకు మార్గం సుగమం అవుతుందని ఆసుపత్రి పర్యవేక్షకులు తెలిపారు.

# ఎథికల్ హాకింగ్ కోర్సుల్లో శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం




**హైదరాబాద్, ఆగస్టు 05 (పిసిడబ్ల్యు న్యూస్):**నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గల సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హాకింగ్ కోర్సుల్లో శిక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ విమలా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం కేంద్ర ప్రభుత్వ సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 21వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 7893141797.

## ఢిల్లీకి చేరిన కాంగ్రెస్ నేతలు...





**న్యూఢిల్లీ,ఆగస్టు05(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో భాగంగా రేపు న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించనున్న ధర్నా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిన్న తెలంగాణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక రైలులో దాదాపు 50 మంది బీసీ నాయకులు ఢిల్లీ తరలి వెళ్లగా నేడు కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లితో పాటు పిసిసి ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్ కుమార్, పిసిసి మెంబర్ పత్తి కృష్ణ రెడ్డి, ఆశంపల్లి శ్రీనివాస్, డిసిసి పి.ఆర్.ఓ దొంతి గోపి తదితరులు నేడు ఢిల్లీకి చేరుకోవడం జరిగింది.

## 42 శాతం బిల్లును వెంటనే అమలు చేయాలి



**హన్మకొండ ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** నేడు నిర్వహించే ఛలో ఢిల్లీ బీసీ లకు 42 శాతం బిల్లును వెంటనే అమలు చేయాలనే కార్యక్రమంలో పాల్గొనడానికి తెలంగాణ భవన్ కు చేరుకున్న యూత్ కాంగ్రెస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు కె ఆర్ దిలీప్ రాజ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జీ. నాపూరెడ్డి, రుద్వేగ్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, బండా చైతన్య రెడ్డి, మాజీ పార్లమెంట్ అధ్యక్షులు రేపల్లె రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## స్క్రాప్ షాపులో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండాలి

### - హన్మకొండ సిఐ మచ్చ శివకుమార్



**హన్మకొండ ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న స్క్రాప్ షాపుల యజ మానులను స్టేషన్ కి పిలిపించి వారికి హెచ్చరిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, తమ స్క్రాప్ షాపుల్లో ఎవరైనా అనుమానితులు వెహికిల్స్ గాని ఐరన్ గాని, ఎలక్ట్రానిక్ వస్తువులు గాని తీసుకువచ్చి అమ్మడానికి ప్రయత్నిస్తున్నప్పుడు వెంటనే గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు, అలాగే గుర్తింపు లేకుండా వస్తువులు కొనడం తీసుకోవడం వంటివి చేయకూడదని, సరిగా రిజిస్టర్ నిర్వహించాలని హెచ్చరించారు. నిబంధనలు పాటించని షాపులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్క్రాప్ షాప్‌లో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఉండాలని చెప్పారు. ప్రజలు కూడా అనుమానాస్పదంగా కనిపించే స్క్రాప్ షాపుల గురించి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## భూభారతి సమస్యల పరిష్కారం వేగవంతం చేయండి: ఆర్డీఓ రమాదేవి

**పాపన్నపేట ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** భూభారతిలో రైతుల నుండి వచ్చిన సమస్యలను వేగవంతంగా పరిష్కారం చేయాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి సూచించారు. మంగళవారం ఆమె పాపన్నపేట మండల తహశీల్దార్ కార్యాలయం సందర్శించారు. భూభారతిలో వచ్చిన సమస్యలు వాటి,పరిష్కారం కోసం తీసు కుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యల పూర్వాపరాలు తెలుసుకొని,ఆధారాలు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్ సతీష్,సిబ్బంది ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు మోడీ గిఫ్ట్ సైకిల్‌ల పంపిణీ...



**గంగాధర, ఆగస్టు 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈ రోజు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి వర్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ గారి జన్మదిన వేడుకలు సందర్భంగా ప్రకటించిన సైకిళ్ల పంపిణీ (మోడీ గిఫ్ట్) గంగాధర మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 220 మంది పదవ తరగతి విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేయడం చాలా శుభ పరిమాణమని గంగాధర మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ అన్నారు. ఈరోజు గంగాధర జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో చదువుతున్నటువంటి 40 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసి ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ..పదవ తరగతి విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడం కోసం ఈ సైకిల్ ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సైకిల్ లో పంపిణీ కోసం సహకరించిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా విద్యార్థుల విద్యార్థులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ప్రభాకర్ రావు,గంగాధర ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత,జిల్లా కోశాధికారి వైద రామానుజం,అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ కుమార్,ఓబీసీ ముర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్,మాజీ మండల అధ్యక్షులు కోలా అశోక్, సదాల భాస్కర్ జిల్లా కౌన్సిల్ నెంబర్,గాలిపెల్లి శ్రీనివాస్ మాజీ ఉప సర్పంచ్, తాళ్ల రాజశేఖర్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు, మూత నర్సింహారెడ్డి ,రేండ్ల శ్రీనివాస్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి, జిల్లా నాయకులు వినుకొండ నరసింహారెడ్డి,సుద్దాల రవీందర్ రెడ్డి,పెంచాల రాములు, ఆకుల మనోహర్,సర్వ శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి,జాతర కొండ మహేష్ దెయ్యాల ప్రణయ్,తుమ్ కరుణాకర్, దేశెట్టి శ్రీనివాస్,పృధ్వి గౌడ్, పెరుక మహేష్ కట్ల శ్రీనివాస్,గరిగంటి సుమన్, విద్యార్థుల తల్లిదండ్రులు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండు జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడిన దొంగ

- దొంగిలించబడిన బంగారం కొనుగోలు చేసిన నగల వ్యాపారిని కూడా పట్టుకున్న పోలీసు అధికారులు..




**కరీంనగర్ టౌన్, ఆగస్టు 05(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన వరుస దొంగతనాలకు సంబంధించి, పోలీసులు అంతర్ జిల్లా దొంగను అరెస్టు చేశారు. నిందితుడిని నిజామాబాద్ జిల్లాలోని కమ్మరపల్లి గ్రామానికి చెందిన టేకు చిరంజీవి (22) గా గుర్తించారు, ప్రస్తుతం ఆర్మూర్ మండలం యేసపల్లిలో నివసిస్తున్నారు.పోలీసులు పెద్ద మొత్తంలో దొంగిలించబడిన బంగారం మరియు వెండి ఆభరణాలు, నగదు మరియు దొంగతనాలకు ఉపయోగించిన కారును స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ప్రెస్ మీట్‌లో వివరాలను వెల్లడించారు.హార్వెస్టర్ డ్రైవర్‌గా పనిచేసే చిరంజీవి, విలాసవంతమైన జీవనశైలిని అభివృద్ధి చేసుకున్నాడు మరియు సులభంగా డబ్బు సంపాదించడానికి దొంగతనం చేసేవాడు. పగటిపూట తాళం వేసిన ఇళ్లను సర్వే చేసి, రాత్రిపూట తన మారుతి ఫ్రాంక్స్ కారు (TS-16-A–7015) ఉపయోగించి దొంగతనాలు చేసేవాడు. కరీంనగర్ మరియు నిజామాబాద్ జిల్లాల్లోని వివిధ గ్రామాల్లో దొంగతనాలు చేసేవాడు.నిజామాబాద్ జిల్లా కొండూరు గ్రామానికి చెందిన బంగారు నర్సయ్య (44) అనే నగల వ్యాపారిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. అతను నందిపేటలో నగల దుకాణం నడుపుతున్నాడు. దర్యాప్తులో అతను దొంగిలించబడిన బంగారాన్ని తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నట్లు తేలింది. మే 10, 2025న, చిరంజీవి మరియు అతని తండ్రి దొంగిలించబడిన 66 గ్రాముల బంగారాన్ని అతనికి ?1.14 లక్షలకు విక్రయించారు. నిందితుల నుండి పోలీసులు స్వాధీనం చేసుకున్న వివరాలు: 18 తులాల బంగారం ,( 0.21 కిలోలు), 164 తులాల వెండి ,( 1.91 కిలోలు), రూ. 1,00,000 నగదు, ఒక మొబైల్ ఫోన్, చోరీలకు ఉపయోగించిన మారుతి ఫ్రాంక్స్ కారు, ఇనుప రాడ్లు, చేతి తొడుగులు మరియు దొంగతనానికి ఉపయోగించే పరికరాలు కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన కీలక అధికారులలో టౌన్ ఎసిపి వెంకటస్వామి, సిసిఎస్ ఎసిపి జాన్ నర్సింహులు, తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్, సిసిఎస్ సిఐ ప్రకాష్ గౌడ్, ఎల్ఎండి ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుళ్లు నరేష్, జైపాల్, రాజశేఖర్, వేణుగోపాల్, అనిల్ మరియు అవినాష్ ఉన్నారు. కమిషనర్ వారి అంకితభావాన్ని అభినందించారు.



## సమస్యల వలయంగా మారిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు



**గంగాధర, ఆగస్టు 5 (పీసీడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంగంగాధర పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి.ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలి.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి.ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్.గంగాధర మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సరిపడా తరగదులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని కళాశాల ప్రాంగణంలో చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని, వర్షాకాల నేపథ్యంలో తరగతి గదులు సరిపోక విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ విద్యార్థులు కళాశాలకు వస్తున్నారని కళాశాలకు ప్రహరీ గోడను నిర్మించాలని మంచినీటి సౌకర్యం మూత్రశాలలో మొదలగు మౌలిక వసతులు లేమితో ప్రభుత్వ కళాశాలలు విచ్ఛిన్నమవుతున్నాయని వెంటనే అధికారులు ప్రభుత్వం దృష్టి సారించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు నాంది పలుకుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, మండల నాయకులు క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం...

- కాంగ్రెస్ ప్రభుత్వంతో తెలంగాణలో మార్పు రాలే.. బతుకులు మారలే.
- బిజెపి నేతలు నరహరి లక్ష్మారెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర...





**తిమ్మాపూర్,ఆగస్టు05(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గ్రామాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని, గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యమని బిజెపి తిమ్మాపూర్ మండల ఇన్చార్జ్ నరహరి లక్ష్మారెడ్డి , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు.తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి, రేణిగుంట గ్రామంలో హర్ ఘర్ బిజెపి (ఇంటింటికి బిజెపి ) ప్రోగ్రామ్ శక్తి కేంద్ర ఇన్చార్జి గడ్డం అరుణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఇట్టి ప్రోగ్రాంకు ముఖ్య అతిథులుగా హాజరైన నరహరి లక్ష్మారెడ్డి, బొంతల కళ్యాణ్ చంద్ర లు ఇంటింటికి పంపిణీ చేసే బిజెపి కరపత్రాన్ని ఆవిష్కరించి కొత్తపల్లి, రేణిగుంట లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం 11 ఏ ళ్లలో గ్రామాల ముఖచిత్రాన్ని మార్చిందన్నారు. గ్రామీణ రహదారులు, మురికి కాలువలు, స్మశాన వాటికలు, వీధి దీపాలు , ఇళ్లకు మంచినీటి సరఫరా,, మరుగుదొడ్ల నిర్మాణం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల జీవనోపాధి మెరుగుపరచడం కోసం మోడీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఉచిత బియ్యాన్ని పంపిణీ చేసి అందరి ఆకలి తీరుస్తుంది బిజెపి యే అన్నారు. అన్నదాతకు అండగా మోడీ ప్రభుత్వం నిలిచిందని, అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ సబ్సిడీలను అందిస్తుందని, పండించిన ప్రతి గింజనుకుంటూ, గిట్టుబాటు ధర కల్పించిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అలాగే కట్టెల పొయ్యి నుండి మహిళలకు విముక్తి కల్పిస్తూ ఉజ్వల యోజనతో గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేస్తుంది మోడీ ప్రభుత్వమేనన్నారు. ముఖ్యంగా యువత భవిత కోసం బిజెపి బాటలు వేసిందని తెలిపారు. మోడీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ప్రధానంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు పేరుతో తెలంగాణ ప్రజలను దారుణంగా కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. తెలంగాణలో 10 ఏళ్ల బిఆర్ఎస్ అరాచక పాలనకు కొనసాగింపుగా కాంగ్రెస్ పాలన ఉందని ఘాటుగా విమర్శించారు. నెరవేర్చని హామీలు, గ్యారంటీలు, అవినీతి విధానాలు, అసమర్థ పాలన, అస్తవ్యస్త ఆర్థిక విధానాలు, పేదలు , అన్నగారిన వర్గాల పట్ల కాంగ్రెస్ సర్కార్ పాలనలో కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టుముక్కల తిరుపతి రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్, ఓ బి సి మోర్చా అధ్యక్షులు దురిశెట్టి రమేష్, ఉపాధ్యక్షులు తమ్మనవేని రాజుయాదవ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు కొయ్యడ.శ్రీనివాస్, మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్ అన్నాడి రమణారెడ్డి బూత్ అధ్యక్షులు సుద్దాల సతీష్, కాల్వ శ్రీనివాస్, జంగా సునీల్ రెడ్డి మరియు కుంభం శ్రీనివాస్,గడ్డం లక్ష్మణ్, పిట్టల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## 'కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తుంది'

- కాళేశ్వరం ప్రాజెక్ట్ పై జెస్టిస్ పిసి గోష్ కమీషన్ ఇచ్చిన నివేదిక..





**కరీంనగర్ టౌన్, ఆగస్టు 05(పిసిడబ్ల్యూ న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీష్ రావు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను పార్టీ కార్యకర్తలతో కలిసి గంగుల కమలాకర్ చింతకుంట బిఆర్ఎస్ కార్యాలయంలో వీక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేసిందని, తెలంగాణ రైతులకు నీళ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని గంగుల కమలాకర్ అన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు లెఫ్ట్ చేసే అవకాశం ఉన్నా ఎందుకు లిఫ్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. గంగుల కమలాకర్. మాజీ ఎమ్మెల్సీ నారాదాసు. లక్ష్మణరావు మరియు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టి కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలి

- నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి
- జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో గత ప్రభుత్వంలో జహీరాబాద్ నియోజకవర్గంలోని నిరుపేదలకు అర్హులైన 660 మంది లబ్ధిదారులకు లాటరీ సిస్టం ద్వారా ఎంపిక చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరిగింది. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు వెంటనే అందించాలని,నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక నిష్పాతపక్షంగా ఉండాలని,అర్హులైన వారందరికీ పార్టీలకు అతీతంగా అందజేయాలని,సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకి వినతిపత్రం అందజేసిన జహీరాబాద్ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,పాక్స్ చైర్మన్ మచ్చెందర్, మాజి పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్, మాజి సర్పంచ్ చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ కళాశాలలో మాక్ ఎన్నికలు నిర్వహించిన ప్రిన్సిపాల్ రమేష్








**చిట్యాల, ఆగస్టు 5 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో ప్రిన్సిపాల్ మేకల రమేష్ సమక్షంలో ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వాసల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు మాక్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు హెడ్ boy అండ్ హెడ్ గర్ల్ కెప్టెన్ వైస్ కెప్టెన్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది విద్యార్థినీ విద్యార్థులు ఈ ఎన్నికలలో పాల్గొనడం జరిగింది గ్రామ పంచాయతీ ఎన్నికలు. ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికలు ఎలా ఉంటాయో ఆ విధంగానే పాఠశాలలో ప్రశాంతమైన ఆహ్లాదకరమైన వాతావరణం ఆనందాన్ని కలిగించే వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఆనందదాయకంగా ఉందని ఫస్ట్ టైం మా పాఠశాలలో ఎన్నికలు నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని ప్రిన్సిపాల్ మేకల రమేష్ అన్నారు దీనివల్ల క్రమశిక్షణ నాణ్యత విలువలు స్కూల్ కాంప్లెక్స్ లో క్రమశిక్షణతో పాటు విద్యార్థిని విద్యార్థులకు ఉన్నటువంటి సమస్యలను దృష్టికి తీసుకొస్తారని దీనివల్ల సమస్యలు తొందరగా పరిష్కరించుకోవడం జరుగుతుందని అదేవిధంగా విద్యార్థుల విద్యార్థులకు అవసరమైనటువంటి స్టడీ మెటీరియల్ గాని దుస్తులు గాని వారి యొక్క విద్యా ప్రమాణాలు గానీ ఏ విధంగా ఉన్నాయో అనే విషయాలు తమ దృష్టికి తీసుకొస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఆర్బిట్ ఇ -టెక్నో పాఠశాలలో ఘనంగా స్కూల్ పుపిల్ లీడర్ ఎన్నికల నిర్వహణ (మాక్ ఎలక్షన్స్)

- మన భారతదేశం ఒక ప్రజాస్వామ్య దేశం






**హన్మకొండ ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకోబడిన నాయకుడి చేత ప్రజా పరిపాలన చేయడమే ప్రజాస్వామ్యం. ఈ పద్ధతిని అనుసరిస్తూ హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లోని ఆర్బిట్ ఇ- టెక్నో పాఠశాలలో భారత దేశం అనుసరిస్తున్న ఎన్నికల విధానం పై పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన తీసుకురావడం కోసం మంగళవారం ఘనంగా మాక్ ఎలక్షన్స్ (స్కూల్ పుపిల్ లీడర్) నిర్వహించ బడ్డాయని పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికలలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పోటీ పడడం జరిగింది. ఇందులో విద్యార్థుల అభ్యర్థులు వీ. రాజు, ఆర్. శ్యామ్, బి. సాకేత్ నందన్, ఏ. తిరుపతి మరియు విద్యార్థిని అభ్యర్థులుగా ఎల్. శ్లోకన, జి. వైష్ణవి నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ గా చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, ప్రిసైడింగ్ అధికారులు (అధ్యక్షులు) గా చిట్టి రెడ్డి హారిక భగవాన్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, ఎన్నికల కమిషనర్లుగా సారంగపాణి, మధుకర్, ధ్రువీకరించే అధికారులుగా వెంకటేష్, ప్రశాంత్, శ్వేత, జావిద్ ఖాన్, పోలింగ్ అధికారులుగా వహీదా బేగం, కళ్యాణి, ప్రవళిక, రూపా దేవి, పోలింగ్ సహాయ అధికారులుగా శ్వేతా రెడ్డి, స్వర్ణలత, షర్మిల, రాజేష్, పోలింగ్ ఆర్గనైజింగ్ అధికారులుగా శ్రీనివాస్, కళ్యాణి, ఎన్నికల బృందం అధికారులుగా చంద్రమోహన్, రమేష్, మహేష్, రాహుల్ రాజ్, మురళీకృష్ణ, రజిత, రాధిక, మీడియా అధికారులుగా నిరంజన్, అబ్దుల్ ఖాన్ లు నిర్వహించారు. ఈ ఎన్నికలలో 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు మరియు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొని, ఉత్సాహంగా వారి ఓటు హక్కును వినియోగించడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి మరియు పాఠశాల డైరెక్టర్ హారిక భగవాన్ రెడ్డిలు తెలిపారు.

# శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా పటాన్చెరులోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ పారిశుధ్య పనులను పర్యవేక్షణ.

- కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.....





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆగస్టు 16వ తేదీన శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు జరగనున్న సందర్భంగా మంగళవారం ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పటాన్ చెరువు డివిజన్ పరిధిలోని జెపి కాలనీలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయ పరిసర ప్రాంతాలలో పర్యటించి, అక్కడ చేయవలసిన పారిశుధ్య పనులను జి హెచ్ ఎమ్ సి పారిశుధ్య కార్మికులకు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రానున్న శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల సందర్భంగా వేణుగోపాల స్వామి వారి ఆలయం పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలు,మట్టి కుప్పలు, చెత్తాచెదారం తొలగించవలసిందిగా జి హెచ్ ఎమ్ సి పారిశుధ్య కార్మికులకు వివరించి, ఆదేశించడం జరిగిందని తెలియజేశారు. శ్రీ కృష్ణా జన్మాష్టమి ఉత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ తెలియజేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు, ప్రసవాల సంఖ్య పెరగాలి

- హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**హన్మకొండ ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని, ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం తనిఖీలలో భాగంగా ఓపి రిజిస్టర్, ఈ- ఔషధీ ఇండెంట్ చేసే విధానము రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఫార్మసీ నిర్వహిస్తున్న తీరు, టీ హబ్ కు ల్యాబ్ శాంపుల్స్ పంపిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను వైద్యాధికారి, వైద్యులు, సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో ఆశా డే సమావేశంలో ఆశా కార్యకర్తలతో కలెక్టర్ ముఖా ముఖిగా మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న విధులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సాం నుండి మామ్ పిల్లలను మానిటరింగ్ చేస్తున్న తీరును తెలుసుకుని ప్రతి ఒక్కరిని ఖచ్చితంగా మానిటరింగ్ చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రసవాలు 100% జరిగే విధంగా చూసుకోవాలని, ఇన్ పేషెంట్ పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్ హెల్త్ సూపర్వైజర్ రామచంద్ర, ఆశా నోడల్ పర్సన్ ఎండి శుక్ర, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయించాలి: జిల్లా కలెక్టర్



**హన్మకొండ ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన విద్యా, సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపి, టాస్ తదితర పథకాల అమలు, వాటి పురోగతి గురించి కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం పట్ల సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు తప్పని సరిగా హెల్త్ చెకప్ చేయించాలన్నారు. పాఠశాలలకు సంబంధించిన వివిధ అంశాల సమగ్ర సమాచారం ఉండే విధంగా రికార్డుల నిర్వహణ ఉండాలన్నారు. పాఠశాలలు, హాస్టల్స్ లో భోజనం ఎలా ఉంటుందని తనిఖీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిచెన్, గార్డెన్, నిర్వహించాలని, కిచెన్ కు ఉపయోగపడే కూరగాయల మొక్కలు పెంచాలన్నారు. పాఠశాల ల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు ఎల్పీజీ గ్యాస్ పొయ్యిలను వినియోగించే విధంగా కనెక్షన్ తీసుకోవాలన్నారు. సులభంగా గ్యాస్ కనెక్షన్ పాఠశాలలకు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల పోస్టర్ను కలెక్టర్ చేతుల మీదుగా అధికారులు ఆవిష్కరింపజేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, డీఆర్డీవో మేన శ్రీను, డీఎంహెచ్ వో డాక్టర్ అప్పయ్య, ఇతర ఎంఈవోలు, ఏపీఎంలు, తదితరులు పాల్గొన్నారు.




# విశ్రాంతి ఉద్యోగునికి అభినందనలు తెలుపుతున్న స్థానికులు

**తొర్రూరు ప్రతినిధి,ఆగస్టు 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసలే వర్షాకాలం ఎటు చూసినా దుర్గంధ భరిత వాతావరణం స్థానిక ప్రాంత వాసులు కలుగుతున్న అసౌకర్యం ఇవన్నీ చూడలేకపోయాడు ఒక విశ్రాంత ఉద్యోగి. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఇట్టే సోమిరెడ్డి. మున్సిపల్ అధికారులు చేయాల్సిన పనిని ఎవరైతే ఏమి ప్రజలకే కదా అని ఒకరికి సౌకర్యం కలిగితే అందరికీ కలిగినట్లే అని భావించిన సోమారెడ్డి మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని ఐదవ వార్డు అంబేద్కర్ స్టాచ్ నుండి అన్నారం అంగడి రోడ్డు వరకు దేవేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ సాయంతో జెసిబి ద్వారా ఇట్టె సోమా రెడ్డి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రోడ్డు కిరువైపులా పరిసరాల పరిశుభ్రతను చక్కగా చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తను చేసిన ఆ పనికి స్థానిక ప్రజలకు కలిగించకుండా తీసుకున్న నిర్ణయానికి ఆ ప్రాంత ప్రజలే కాకుండా కొందరు అధికారులు కూడా వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇట్టే సోమారెడ్డి ప్రసంగిస్తూ పట్టణంలోని పలు ప్రాంతాలలో ఇలాంటి దృశ్యాలు కనిపిస్తున్నాయని ఆ ప్రాంత వాసులు కూడా వారికి కలిగే అసౌకర్యాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బురద నీరు దోమల నివారణ చర్యలు తీసుకునేందుకు స్థానికులు నడుం బిగించినప్పుడే పట్టణ అభివృద్ధికి మనం ఎంతో మేలు చేసిన వారం అవుతామని పేర్కొన్నారు.

# డాక్టర్ ఎన్ అశోకుని పరామర్శించిన ప్రొఫెసర్ ముత్తయ్య

**రామన్నపేట ఆగస్టు 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన డాక్టర్ ఎన్ అశోక్ తండ్రి మరణించిన విషయం తెలుసుకొని తన గురువు ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగం మాజీ అధ్యక్షులు. ప్రొఫెసర్ ముత్తయ్య వెల్లంకి గ్రామానికి వచ్చి అశోక్ కుటుంబ సభ్యులను పలకరించి తన తండ్రి అయిన ఎర్రోళ్ల మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్. బిజెపి రాష్ట్ర నాయకులు కాసర్ల లింగం. ఎర్రోళ్ల యాదయ్య. ఎర్రోళ్ల నరసింహ. పోలేపాక కృష్ణ. ఐతపకా సత్తయ్య. వర్కలా రాము తదితరులు పాల్గొన్నారు

# కొమ్మాయిగూడెం గ్రామంలో సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**రామన్నపేట ఆగస్టు 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొమ్మయగూడెం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో 40 41వ బూతులలో సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపగడపకు వెళ్లి బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి వారికి వివరించడం జరిగింది పథకాలు అందుతున్నయా లేదా తెలుసుకొని నరేంద్ర మోడీ కి మద్దతుగా మిస్డ్ కాల్ ఇప్పివ్వడం జరిగిందినకిరేకల్ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య మండల ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల ఇన్చార్జ్ తాటిపాముల శివకృష్ణ స్టేట్ కౌన్సిల్ మెంబర్ వనం అంజయ్య బిజెపి సీనియర్ నాయకులు బెల్లి లింగస్వామి గోపగోని అశోక్ రేపాక లింగస్వామి మచ్చ మహేష్ ఐలాపురం అశోక్ గురజాల నవీన్ రెడ్డి మోరే రాజయ్య వీరమల్ల వీరేష్ డాకోజి నాగరాజు కంచి రమేష్ తీర్పాల మల్లేష్ వీరమల్ల గణేష్ పాల్గొన్నారు

# ప్రొపెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

**యాదాద్రి ఆగస్టు 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కోసం తపించిన తపస్వీ ప్రొపెసర్ కొత్తపల్లి జయశంకర్ !ఈయన తెలంగాణ లోని వరంగల్ జిల్లాలోని ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామంలో విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన కుటుంబంలో లక్ష్మీకాంతారావు మహలక్ష్మి దంపతులకు జన్మించారు. ఈయన తెలంగాణ రాష్ట్రమే ధ్యేయంగా పరితపించిన వ్యక్తి మన ప్రొపెసర్ జయశంకర్ ! సిద్ధాంతకర్త! మరియు తెలంగాణ మలిదశ తొలిదశ ఉద్యమాలలో ప్రధముడు తెలంగాణ రాష్ట్రం కోసం బ్రహ్మచారునిగా మిగిలిపోయిన వ్యక్తి మన ప్రొపేసర్ జయశంకర్ ! ఆయన జయంతిని మనం అందరం ఘనంగా నిర్వహించాలని తెలంగాణ ఉద్యమకారులు, తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ సభ్యులు దామరోజు వీరాచారి తెలంగాణ రాష్ట్ర ప్రజలను కోరుతున్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై కాంగ్రెస్ ప్లేట్ ఫిరాయించింది...

- బీసీల రిజర్వేషన్ల అంశంతో కాంగ్రెస్ కుటిల రాజకీయాలు చేస్తుంది.
- ఓవర్గం మెప్పు, ఓట్ల కోసం మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇచ్చి,బీసీ సమాజానికి కాంగ్రెస్ ద్రోహం చేస్తుంది...
- కాంగ్రెస్ ఢిల్లీ బాట పట్టిన .. గల్లీలో లొల్లి పెట్టిన బీసీలు నమ్మే పరిస్థితి లేదు..
- బీసీలకు చేసిన ద్రోహానికి కాంగ్రెస్ కి ఫలితం లభిస్తుంది.
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**కరీంనగర్,ఆగస్టు 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాడు అధికారం కోసం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించిన కాంగ్రెస్ అధికారంలో వచ్చాక మాత్రం ప్లేట్ ఫిరాయించి బీసీలను మోసం చేసిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. ఇంటింటికి బిజెపి కార్యక్రమం పై బిజెపి ముఖ్య నేతలు, ప్రోగ్రాం ఇన్చార్జిలతో మంగళవారం రోజున కరీంనగర్ రేకుర్తిలోని శ్రీ మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ బిజెపి ప్రోగ్రాంలో విజయవంతంగా పూర్తిచేయాలని సూచించారు. మోడీ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను, పథకాలను, కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. ముఖ్యంగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయడం అలవాటుగా మారిందన్నారు. అధికారం కోసం అడ్డగోలుగా, 420 హామీలు, 6 గ్యారంటీలతో ప్రజానీకాన్ని మోసం చేయడమే కాకుండా, డిక్లరేషన్ల పేరిట అన్ని వర్గాలను నిలువునా మోసం చేసిన ఘనత కాంగ్రెస్ కి దక్కిందన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ ముసలి కన్నీరు కరుస్తుందని, బీసీల పట్ల కపట ప్రేమను ప్రదర్శిస్తుందన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ఢిల్లీ బాట పట్టి రాజకీయ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకినిజంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే చిత్తశుద్ధి లేకనే ఆర్డినెన్స్ తెచ్చి రాజకీయ డ్రామాలు స్టార్ట్ చేసిందన్నారు. ముఖ్యంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే అంశంపై అసెంబ్లీలో కాంగ్రెస్ బిల్లుకు బిజెపి మద్దతు తెలిపింది. కానీ,రాజ్యాంగ విరుద్ధమైన మత ప్రాతిపదికన రిజర్వేషన్ల కు వ్యతిరేకమని స్పష్టమైన అభిప్రాయాన్ని బిజెపి తెలియజేసిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టో లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని హామీ ఇచ్చారే తప్పా, కేంద్ర ప్రభుత్వం ఇస్తేనే రిజర్వేషన్లు ఇస్తామని చెప్పలేదన్నారు. 50 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా, 12 శాతం ఉన్న ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లను బీసీల్లో కలపడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి బీసీల పట్ల ఉన్న ప్రేమ ఏంటో స్పష్టమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను బీసీలకు కల్పించండి, కేవలం 12 శాతం ఉన్న ముస్లింలను బీసీల్లో కలపకండి అని బిజెపి నిలదీస్తే,బిజెపి అడ్డుపడుతుందని అబాండాలు వేస్తూ కాంగ్రెస్ పనికిమాలిన రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. మత ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ వ్యతిరేకమే అవుతుందన్నారు . కాంగ్రెస్ బీసీలకు చేస్తున్న ద్రోహానికి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫలితం లభిస్తుందని చెప్పారు. బీసీ రిజర్వేషన్ అంశంపై బిజెపిని బద్నాం చేస్తామని నాటకాలు ఆడుతున్న కాంగ్రెస్ కు బిసి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్, కోమల ఆంజనేయులు, బంగారు రాజేంద్రప్రసాద్, మేకల ప్రభాకర్ యాదవ్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల లక్ష్మీనారాయణ, మాడ వెంకటరెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి, రంగు భాస్కరాచారి, కళ్లెం వాసుదేవ రెడ్డి, దండు కొమరయ్య, జిల్లా కోశాధికారి వైద రామానుజం, గుజ్జ శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, కోలగని శ్రీనివాస్, జాడి బాల్ రెడ్డి, సొల్లు అజయ్ వర్మ, నరహరి లక్ష్మారెడ్డి, సుధాకర్, రాజు లతోపాటు వివిధ మండలాల అధ్యక్షులు, కరీంనగర్ జోన్ అధ్యక్షులు, వివిధ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఢిల్లీకి చేరుకున్న కాంగ్రెస్ నేతలు

**అంబర్ పేట, ఆగస్టు 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో చేపట్టిన కాంగ్రెస్ పోరుబాట ధర్నా కార్యక్రమానికి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శులు నాగభూషణం, ఆడమ్ రాజ్, డాక్టర్ రవి, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణగౌడ్, లక్ పతి యాదగిరి గౌడ్, సంతోష్ కుమార్ గుప్తా, రామ్మోహన్, శ్రీకాంత్, సతీష్ తదితరులు మహేష్ కుమార్ గౌడ్ ను పుష్పగుచ్ఛలతో ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీలపై చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## సింగంపల్లి అంగన్వాడి సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు

**మహాముత్తారం,ఆగస్టు 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహాముత్తారం మండలం సింగంపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సిడిపిఓ రాధిక రెడ్డి మరియు సూపర్వైజర్ నాగరాణి ఆదేశాల మేరకు అంగన్వాడీ టీచర్ రమాదేవి తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పిల్లలకు తల్లిపాలే శ్రేయస్కరమని పుట్టిన వెంటనే పిల్లలకు పాలు పట్టించాలని తల్లిపాలు అమృతం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

- ఉస్మానియా యూనీవర్సిటీ ప్రొఫెసర్ చెన్నప్ప
- ఘనంగా ఎన్.అర్.ఐ కాలేజి విద్యార్థుల స్వాగతోత్సవం









**హన్మకొండ ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** పట్టుదల, ఏకాగ్రతతో చదివితే సాధించలేనిది ఏమీ లేదని, విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అని ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ చెన్నప్ప అన్నారు. మంగళవారం హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం చింతగట్టు లోని ఎం.టి.అర్ గార్డేన్స్ లో ఎన్.అర్.ఐ కాలేజీ ఫ్రేషర్స్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ డిపార్ట్మెంట్ ఫ్రొఫెసర్ చెన్నప్ప హాజరై మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాదన్నారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని సూచించారు. ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నారు. చదువుతో గౌరవం, విలువ లభిస్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాతో సత్కరించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ అర్ ఐ యాజమాన్యం జక్కుల రాజు యాదవ్, శోభ రెడ్డి , గట్టయ్య యాదవ్, డైరెక్టర్లు తదితరులు పాల్గోన్నారు.

## నూతన ఎంపీఓగా బాధ్యతలు స్వీకరణ



**మంథని,ఆగస్టు 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంథనిలోని పంచాయతీ అధికారి ఎంపీఓగా వెన్నపురెడ్డి అనిల్ రెడ్డి మండల ప్రజా పరిషత్ అధికారి శశికళకు సమాచారం అందించి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో మంథని గ్రామ పంచాయతీలో పని చేశారు. జూలపల్లి నుండి మంథనికి ఆయన బదిలీ పై రావడం జరిగింది. మంథని మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు మండల అభివృద్ధికి సహకరించాలని వారు తెలిపారు..

# మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్‌కు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



- కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ



**హన్మకొండ ఆగస్టు 05(పిసిడబ్ల్యు న్యూస్):** న్యూ ఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ని మంగళవారం శాసన సభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య లతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపినందుకు వారు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అలాగే, పెద్ద విమానాల రాకపోకలకు వీలు కల్పించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు. ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఆ భూమిని విమానాశ్రయ విస్తరణ కోసం ఉచితంగా అంద జేస్తుందని ఎంపీ తెలియజేశారు. మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధి తో వరంగల్ ప్రజలకు మెరుగైన విమాన సదుపాయాలు అందు బాటులోకి వస్తాయని, పర్యాటకం, వ్యాపా రంతో పాటు ఉద్యోగ అవకాశాలు పెరుగు తాయని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వరంగల్ లో విమానాశ్రయ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్ల తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన భూసేకరణ అనంతరం విమాన రాక పోకలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

## పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో 4వ వార్డ్‌లో స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమం...

**మరిపెడ ఆగస్టు 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** గౌరవ డిప్యూటీ స్పీకర్.. ప్రభుత్వ విప్.. డోర్నకల్ శాసన సభ్యులు డాక్టర్. జాటోత్ రామచంద్రు నాయక్ స్ఫూర్తి తో వారి ఆదేశాల మేరకు...స్వచ్ఛందంగా శ్రమ దానం చేసిన పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...గోపాలరావు పేట గిరిజన బాలుర వసతి గృహం పరిసర ప్రాంతాల్లో పెరిగిన గడ్డి.. చెత్త..డ్రైనేజీ మురుగు ను తొలగించి శుభ్రం చేసిన నాయకులు...ఈ కార్యక్రమంలో.. పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్.. ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ భాషిపంగు రవికాంత్.. సీనియర్ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, గుండగాని వెంకన్న, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, జాటోత్ సురేష్ మండల యూత్ ఉపాధ్యక్షులు.. బయ్య లింగయ్య, బల్లెం రవి, అనంతగిరి రవి, బోర లింగమూర్తి, అక్బర్, జాటోత్ లక్ష్మణ్,అనిల్, బోడ శంకర్,తదితరులు పాల్గొన్నారు.



# ఈ పాఠశాలలో విద్యార్థులు పదిలమేనా?.

- పాఠశాల ఉపాధ్యాయుల నిర్లక్ష్యంమే విద్యార్థులకు శాపంగా మారుతుంది అంటున్న తల్లిదండ్రులు?.
- విద్యార్థులు పారిపోతుంటే పట్టించుకునేది ఎవరు?.
- గేటులో అటెండర్ సీటు ఎక్కడ?.






**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 5(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇది పాఠశాల లేక గోశాల అంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు?. గోవులను పాకలో తోలి గేటుకు తాళం వేస్తే అవి అందులోనే ఉంటాయి. విద్యార్థులను పాఠశాలలో వదిలి గేటుకు తాళం వేయకపోతే వారు ఎక్కడ ఉంటారు?. ఈ పాఠశాలలో అసలు ఏం జరుగుతుంది?. పాఠశాల నుండి విద్యార్థులు ఎలా పారిపోతున్నారు?. విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో వారి బంగారు భవిష్యత్తుకు బాట వేసే విధంగా ఎంతో పేరున్న పాఠశాల అని ఉపాధ్యాయులకు అప్పగించి వెళితే విద్యార్థులు పారిపోతున్న పట్టించుకోరా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు?. ప్రభుత్వ అధికారుల దృష్టికి వెళ్లకుండా పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలలో ఏమి జరిగినా గోప్యంగా ఉంచుతున్నారని విశ్వసనీయ సమాచారం. పాఠశాలలో జరుగుతున్న కొన్ని విషయాలను పరిశీలించితే నూతన విద్యా సంవత్సరంలో కొత్తగా వచ్చిన విద్యార్థులు పరిసర ప్రాంతాలకు అలవాటు పడక గతంలో చదువుకున్న పాఠశాలను మర్చిపోలేక కొంత ఇబ్బంది పడుతున్నారని ఉపాధ్యాయులు వారికి సర్ది చెప్పేది పోయి కొత్తగా వచ్చిన విద్యార్థులపై ఆవేశంతో ప్రవర్తిస్తున్నారని వారి చిన్న మనసు తట్టుకోలేక లోలోపలే మదనపడుతూ ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితిలో పాఠశాలను వదిలి వెళ్లాలని ఆలోచనతో గోడ దూకి కొందరు, ప్రధాన ద్వారం నుండి మరికొందరు వారి అదను చూసుకొని పాఠశాల నుండి పారిపోతున్న ఉపాధ్యాయులు పట్టించుకోరా?. ఈ పాఠశాలలో ప్రధాన గేటు వద్ద ఉండాల్సిన అటెండర్ సీటు ఎక్కడ అంటున్నారు విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహంతో?.ఆ పాఠశాలలో చదవలేక బాత్రూంల వెనుక భాగం కుళాయిలకు బిగించిన దిమ్మె సహాయంతో పరాహరి గోడ ఎక్కి దూకి పరారయ్యాడని మూడు రోజుల అనంతరం ఆచూకీ లభ్యం కావడంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారని విషసనీయ సమాచారం. ఆ పిల్లవాడు సుదూర ప్రాంతం కావడంతో ఎటు వెళ్ళాలో తోచక ముత్యాలమ్మ గుడి ప్రాంతంలో ఉన్న గుడిసెల ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తుంది. అలా వెళ్లిన పిల్లవాడిని ఎవరైనా అపహరించకుపోతే పిల్లవాడి తల్లిదండ్రుల కడుపుకోత ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అంటున్నారు స్థానికులు?. ప్రభుత్వ అధికారులు స్పందించి పాఠశాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించి ఇలాంటి పరిస్థితులు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని వేడుకుంటున్నారు. అలాగే పాఠశాల పరహరి గోడ ఎత్తును పెంచాలని అలాంటప్పుడే పిల్లవాడు బయటికి వెళ్లకుండా ఉంటారని ప్రధాన ద్వారం వద్ద ఎప్పుడు సెక్యూరిటీ ఉండే విధంగా చూడాలని పేర్కొంటున్నారు. అసలు విషయానికి వస్తే మహబూబాద్ జిల్లా పెద్ద వంగరకు చెందిన మహాత్మా జ్యోతి పూలే (బాలుర)పాఠశాల ( అన్నారం రోడ్డులో తొర్రూరు మార్కెట్ ప్రాంతంలో ఉన్నపాఠశాల పరిస్థితి ఇది ). ఈ పాఠశాలలో ఉన్న ప్రిన్సిపల్ కు ఏమీ తెలపకుండా ఉపాధ్యాయులే తప్పిదాలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పి సి డబ్ల్యూ న్యూస్ దృష్టికి తీసుకోవచ్చారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు పాఠశాల పై స్పందించి విద్యార్థులకు సెల్ ఫోన్ అందకుండా చూసే బాధ్యత అలాగే కొత్తగా వచ్చిన విద్యార్థులపై శ్రద్ధ కనబరిచి మరోసారి ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా చూసుకునే బాధ్యత వారిపై ఉంటుందని అంటున్నారు తల్లిదండ్రులు.

# చెత్త తరలింపు వాహనాల సమాచారం ఐసిసిసికి అనుసంధానం చేయాలి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- ఐసిసిసి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్



**హన్మకొండ ఆగస్టు 05 (పిసిడబ్ల్యు న్యూస్):** చెత్త తరలింపు వాహనాల సమాచారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి) కి అనుసంధానం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులు సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సానిటేషన్ కు సంబంధించిన వాహనాలైన స్వచ్ఛ ఆటోలు చెత్త తరలింపు ట్రాక్టర్లు, జెసిబి లు, టిప్పర్లు అనుసంధానం చేయాలని, ఇట్టి వాహనాలు పని చేస్తున్నాయా? వాహనాలు ఆగితే ఎందుచేత ఆగాయి? అని ఐసిసిసి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్ లలోని పార్కింగ్ ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా కేటాయించిన వాహనాలకు ప్రత్యేక గుర్తింపు నంబర్ లను కేటాయించడం జరిగిందని, అట్టి లింక్ ను వారికి అందజేసిన తర్వాత ఆప్ ద్వారా వాహన దారులు డౌన్లోడ్ చేసుకొవాలని తర్వాత సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని, 24/7 డ్యూటీలో అందుబాటులో ఉండాలని, అలారం సిస్టమ్ పని చేయాలని, డంప్ యార్డ్ లో ట్రాన్స్ఫర్ స్టేషన్ లను ఐసిసిసికి అనుసంధానించి పని చేసేలా చూడాలని డి సెంట్రలైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ కేంద్రాలను విలీన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని, కాంపాక్టర్ లను పునరుద్ధరించి 3 వాట్స్ సామర్థ్యం తో ఒక్కో కాంపాక్టర్ ను ఏర్పాటు చేయాలని ఇంకా అదనంగా ఉన్న జవాన్ లను టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ లలో వినియోగించే విధంగా చూడాలని సిఎంహెచ్ఓ ను ఆదేశించారు. సిఎంహెచ్ఓ డా.రాజారెడ్డి, ఎంహెచ్ఓ డా.రాజేష్, ఐటి మేనేజర్ రమేష్, ఐసిసిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెర్లపాలెం గ్రామంలో కుంకుమ పూజలో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి







**తొర్రూరు ప్రతినిధి, ఆగస్టు 5(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రురు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో శ్రీ అబయజనేయ స్వామి ఆలయ విగ్రహ పునఃప్రతిష్ఠాపన మహోత్సవాల సందర్భంగా నిర్వహించిన కుంకుమ పూజ కార్యక్రమం శ్రద్ధా భక్తులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షురాలుఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలతో కలిసి కుంకుమ పూజలో పాల్గొన్న ఝాన్సి రాజేందర్ రెడ్డి , ఆలయ ప్రాంగణంలో స్వయంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, అబయజనేయ స్వామి ఆశీస్సులు పొందారు . గ్రామ మహిళలు పెద్దఎత్తున పాల్గొని, వేద మంత్రోచ్చారణల నడుమ కుంకుమ పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ అమ్మవారి కృపతో గ్రామానికి శాంతి, ఐక్యత, సౌభాగ్యం కలగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. మహిళలు తమ కుటుంబాల పట్ల సమర్పణతో పాటు, గ్రామ అభివృద్ధిలో కూడా భాగస్వామ్యం కావాలని, ఆధ్యాత్మిక పరంగా మన భవిష్యత్తు తరాలకి సాంప్రదాయాలను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది అని అన్నారు. వారు గ్రామ మహిళలందరికి కుంకుమ ప్రసాదాన్ని అందజేసి, గ్రామ అభివృద్ధి, సౌభాగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కుంకుమ పూజ సమయంలో గ్రామ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, ఆలయ ప్రాంగణం మొత్తం భక్తిశ్రద్ధలతో కళకళలాడింది. మండల నాయకులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు..

# జోడువాగు రోడ్, ఎన్ హెచ్ -63 పనుల్ని వేగవంతం చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

- గడ్కరీ కలిసి విజ్ఞప్తి చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి , ఎంపీ వంశీకృష్ణ

**చెన్నూరు ఆగస్టు 5(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కార్మిక శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి , పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ నేడు న్యూఢిల్లీలో కేంద్ర రవాణా మంత్రివర్యులు నితిన్ గడ్కరీ గారిని కలిసి, తెలంగాణలోని ప్రధాన రహదారి ప్రాజెక్టులపై మాట్లాడారు. ముఖ్యంగా ఉన్న జోడువాగు రహదారి అభివృద్ధి పనులు తారసపడుతుండటం, అలాగే ఎన్ హెచ్-63 రహదారి నిర్మాణం ఏడాది దాటినా ఇంకా డీపీర్ దశలోనే ఉండిపోవడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ప్రాంత అభివృద్ధి ఆలస్యం ఆర్థిక కార్యకలాపాలు నెమ్మదించిపోతున్నాయ్ అని నాయకులు వివరిం చారు. ఈ అంశాలపై గడ్కరీ సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే డీపీర్ ఆమోదం పనుల మొదలు మీద తాను స్వయంగా పర్యవేక్షిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగాజోడువాగు రోడ్, ఎన్ హెచ్-63 ప్రాజెక్టుల వలన మన తెలంగాణకి మంచి కనెక్టివిటీ, అభివృద్ధి వస్తది. గడ్కరీ సహకారానికి ధన్యవాదాలు అని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ప్రజల బాగు కోసం మనం కట్టుబడి ఉన్నాం. పనులు నేలమీద మొదలయ్యేంత వరకూ పట్టువదలం అని ఎంపీ వంశీకృష్ణ చెప్పారు.



## అక్రమంగా తరలించిన ఇసుక డంపు స్వాధీనం

**మంథని,ఆగస్టు 05 (పిసిడబ్ల్యు న్యూస్):** మంథని మండలంలోని నాగారంలో గ్రామ సమీపంలో 20 ట్రాక్టర్ల ఇసుక డంపు స్వాధీనం చేసుకున్నట్లు మంథని ఎస్ఐ డేగ రమేష్ తెలిపారు. గోదావరి నది నుంచి నేషనల్ హైవే రోడ్డు సమీపంలో ఇసుక డంపు ఉన్నట్లు సమాచారం రావడంతో మంగళవారం ఎస్సై రమేష్ తన సిబ్బందితో అక్కడికి వెళ్లారు. నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ హైవే సమీపంలో 20 ట్రాక్టర్లు ఇసుక డంపును పోలీసులు స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తరలింపుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు..

## సురేష్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే

**మరిపెడ ఆగస్టు 05 (పిసిడబ్ల్యు న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో 10వ వార్డ్ మాకుల తండా, గ్రామానికి చెందిన ఇస్లావత్ సురేష్ (24) ఇటీవల స్వర్గస్తులవంగా వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్‌రెడ్యానాయక్. మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపూడి నవీన్ రావు వారి వెంట మాజీ ఎంపీపీ గూగులోత్ ఎంకన్న , 10వ వార్డ్ మాజీ కౌన్సిలర్ హతిరం, పానుగోత్ వెంకన్న, పేపర్ శ్రీను, భద్రయ్య, లతీఫ్, బాలాజీ, వీరన్న, లక్ష్మణ్, హరి, సురేష్, మోహన్, శ్రీను, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

**మహాముత్తారం, ఆగస్టు 05 (పిసిడబ్ల్యు న్యూస్):** మహాముత్తారం మండలంలోని మాదారం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు, అనిల్, రంజిత్, ఈనెల 7వ తేదీలో జనగాం జిల్లాలో జరగబోయే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు 10 సంవత్సరాల విభాగంలో 60 మీటర్లు స్టాండింగ్ బోర్డింగ్ జంప్ లో, ఎంపికయ్యారు గత నెల 29న జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్స్ సిల్వర్ మెడల్ సాధించినందుకు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు పాఠశాల హెచ్ ఎమ్ స్వరూప, పి డి జితేందర్ నాయక్, తెలియజేశారు. ఉపాధ్యాయ బృందం దివ్యశ్రీ, అంజయ్య, రమేష్, పూర్ణ చంద్రశేఖర్ ,శ్రీశైలం, హెచ్ రాజు, విశ్వనాథం, ఎ రాజు, ఎ ఎన్ ఎమ్. రాధిక, కంప్యూటర్ ఆపరేటర్ మమత, ఉపాధ్యాయులు అందరూ అభినందించారు.

## ఎఫ్‌పిఓగా గుర్తించబడిన పిఎసిఎస్



**మహాముత్తారం,ఆగస్టు 05 (పిసిడబ్ల్యు న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 4 సంఘాలు ఎఫ్ పిఓ లు గా గుర్తించబడినవని అందులో మహాముత్తారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎఫ్ పి ఓగా సెలెక్ట్ కావడం జరిగిందని, పిఎసిఎస్ చైర్మన్ సోమ శాంతకుమార్ తెలిపారు. ఈ రైతు ఉత్పత్తిదారుల సంస్థలో మన సభ్యులే అనగా ఇదివరకు సంఘంలో సభ్యత్వం పొందిన సభ్యులే మళ్లీ సభ్యత్వం పొందవలసి ఉన్నందున ఒక్కో సభ్యుడు కనీసం 1500/- రూపాయలు చెల్లించి ఎఫ్ పి ఓ లో సభ్యునిగా చేరాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# విశ్వంభరలో ఆషిక పోస్టర్ విడుదల




మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు–, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న యూవీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబోతున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. భారీ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్స్, మైథలాజికల్ టచ్‌తో కూడిన ఈ సినిమాను వినాయక చవితి లేదా దసరా సీజన్లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అంతే కాదు ఎం.ఎం.కీరవాణి అందిస్తున్న సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే బాహుబలి, ఆర్ఆర్ఆర్, రీసెంట్ గా 'హరి హర వీరమల్లు' వంటి సినిమాల్లో తన వర్క్‌కి ఇంటర్నేషనల్ గుర్తింపు తెచ్చుకున్న కీరవాణి.. ఇప్పుడు 'విశ్వంభర'కి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# నిజాయతీ గల వ్యక్తిగా నన్ను గుర్తిస్తే చాలు

**: జూనియర్ ఎన్టీఆర్**




'ఆర్ఆర్ఆర్' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో మార్కెట్ పెంచుకున్న జూనియర్ ఎన్టీఆర్... ఇప్పుడు 'వార్ 2'తో బాలీవుడ్ లోకి డైరెక్ట్ ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. ఈ సినిమా ఈనెల 14న రిలీజ్ కాబోతోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తారక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సినిమాలకు సంబంధించి... కుటుంబ వారసత్వం విషయంలో ఏం జరుగుతుందో తనకు తెలియదని, తాను ఎలాంటి ప్లాన్స్ వేసుకోలేదని చెప్పాడు. అయితే తాను నటించే చిత్రాలతో తనను గుర్తుంచుకోవాలనే ప్రయత్నం మాత్రం చేస్తానని తెలిపాడు. ఒక నటుడిగా కంటే ఒక నిజాయతీ గల మనిషిగా తనను గుర్తించాలని కోరుకుంటున్నట్టు చెప్పాడు. ఎమోషన్స్ తో కూడిన నిజాయతీ గల వ్యక్తిగా తనను గుర్తిస్తే చాలని తెలిపాడు.

# వార్ 2 పాట కోసం కియారా హొయలు



# సినిమా ఫెయిల్యూర్‌కు రివ్వ్యూలు కూడా ఓ కారణం

## హీరోయిన్ మృణాళ్ ఠాకూర్



ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ– మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటీవల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు వస్తే.. అసలు సినిమా ఆత్మను చూడకముందే దాన్ని ఖండించేసినట్లే అవుతుందని ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు కూడా చెబుతున్నారు. అయిన కూడా వారి ఆగడాలు ఆగడం లేదు. ఇక ప్రజంట్ మృణాల్ వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్నారు.


# ఉస్తాద్‌లో పవన్ షెడ్యూల్ పూర్తి



దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు. తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు– తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు– హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ – హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు–కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది రానుంది.

**హృతిక్ రోషన్ హీరోగా అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో రూపొందిన 'వార్ 2' సినిమా ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధంగా ఉంది. ఎన్టీఆర్ ఈ సినిమాలో ముఖ్య పాత్రలో నటించడం వల్ల అంచనాలు భారీగా పెరిగిన విషయం తెల్సిందే. ముఖ్యంగా తెలుగు మార్కెట్‌లో వార్ 2 కి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అత్యధిక స్క్రీన్స్‌లో ఈ సినిమాను రిలీజ్ చేయడం కోసం సితార నాగవంశీ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నాడు. వార్ 2 సినిమాలో హీరోయిన్‌గా నటించిన కియారా అద్వానీ ప్రెగ్నెన్సీ కారణంగా ప్రమోషన్స్‌కి హాజరు కాలేక పోయింది. కానీ ఆమె సోషల్ మీడియా ద్వారా తనవంతుగా వార్ 2 కి ప్రమోషన్ చేస్తూనే ఉంది. వార్ 2 లోని ఆవన్ జావన్ పాట గురించి ప్రస్తుతం చర్చ జరుగుతున్న విషయం తెల్సిందే. %ూశ్రీంశీ =ము౦% - స్టార్ హీరోల పాలిట స్వేచ్ఛాయుత డైరెక్టర్! హృతిక్ రోషన్‌కి జోడీగా కియారా అద్వానీ ఆవన్ జావన్ లో కియారా అద్వానీ, హృతిక్ రోషన్ కాంబో ఉంటుంది. ఇద్దరి డాన్స్‌కి ప్రేక్షకులు ఖచ్చితంగా ఫిదా అవుతారు అంటూ మేకర్స్ చెబుతున్నారు. అన్నట్లుగానే కియారా అందంతో పాటు, మేకింగ్ విజువల్స్ ఆకట్టుకుంటున్నాయి. కియారా అద్వానీ ఆవన్ జావన్ లో ఎలా కనిపించింది క్లారిటీ ఇచ్చింది. ఆ పాట కోసం ధరించిన ఔట్ ఫిట్ ను సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. పొట్టి డ్రెస్‌లో కియారా అద్వానీ భలే అందంగా ఆకట్టుకునే విధంగా ఉంది. చాలా స్మూత్ లుక్‌లో కియారా అద్వానీ ఆకట్టుకుంది. వార్ 2 సినిమాలో కియారా బికినీ ట్రీట్ ఉండబోతున్న విషయం తెల్సిందే. బికినీ ఫోటోల ముందు ఇవి పెద్దగా ప్రేక్షకులకు నచ్చుతాయా అని కొందరు అనుమానం వ్యక్తం చేశారు. కానీ పాటకు మంచి రెస్పాన్స్ వచ్చింది. %ూశ్రీంశీ =ము౦% - కూలీ ఇంటర్వెల్ పై నెక్స్ట్ లెవెల్ ఎలివేషన్లు వార్ 2 తో కియారా అద్వానీ స్టార్‌డం రెట్టింపు కియారా అద్వానీ ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటి నుంచి కష్టపడుతూ వచ్చింది. ఓవర్ నైట్‌లో కియారా స్టార్‌డం దక్కించుకోలేదు. సినిమా సినిమాకు క్రేజ్ పెరిగింది. ఆమె స్టార్‌డం పెంచుకుంటూ పోయింది. ఇప్పుడు కియారా అద్వానీ యొక్క స్టార్‌డం ముందు చాలా మంది హీరోయిన్స్ సైతం నిలబడలేని పరిస్థితి. ఆమె వార్ 2 తర్వాత మరింతగా టాప్ రేంజ్‌కి వెళ్తుందనే ఉద్దేశంతో కావాలని కొందరు ఆమెపై నెగటివ్ ప్రచారం చేస్తున్నారు అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తానికి ఇండస్ట్రీలో కియారా అద్వానీ ఇలా అందంగా, నటనతో మెప్పించడం వల్ల ఎన్ని ట్రోల్స్ వచ్చినా, నెగటివ్ ప్రచారం జరిగినా కూడా తట్టుకుని నిలదొక్కుకుంటుంది. అంతే కాకుండా చాలా నమ్మకంగా ఆమె ఇండస్ట్రీలో ముందుకు సాగుతుంది. %ూశ్రీంశీ =ము౦% - 'విశ్వంభర'కు విత్తనం అలా! అయాన్ ముఖర్జీ దర్శకత్వంపై నమ్మకం వార్ 2 సినిమా విషయానికి వస్తే మరో వారం రోజుల్లో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఎన్టీఆర్ మొదటి సారి హిందీ సినిమాను చేయడంతో పాటు, హృతిక్ రోషన్ వంటి సూపర్ స్టార్‌తో స్క్రీన్ ను షేర్ చేసుకోవడం వల్ల అంచనాలు భారీగా పెరుగుతున్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అయాన్ ముఖర్జీ ఈ సినిమాను రూపొందించాడని ట్రైలర్ ను చూస్తే అర్థం అవుతుంది. టీజర్‌కి నెగటివ్ టాక్ వచ్చినప్పటికీ, ట్రైలర్ వచ్చిన తర్వాత మొత్తం పరిస్థితి మారిపోయింది. సినిమాకు అడ్వాన్స్ బుకింగ్ షురూ అయ్యాయి. అయితే రజనీకాంత్ కూలీ సినిమా వల్ల ఈ సినిమాకు చాలా పెద్ద డ్యామేజీ ఉండే అవకాశం ఉందని బాక్సాఫీస్ వర్గాల వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఓపెనింగ్ విషయంలో కూలీ ని వార్ 2 బీట్ చేస్తుందనే నమ్మకంను హృతిక్, ఎన్టీఆర్ ఫ్యాన్స్ వ్యక్తం చేస్తున్నారు.**

# భారత్-చైనా యుద్ధం ఆధారంగా 120 బహదూర్




బాలీవుడ్ నటుడు ఫర్హాన్ అక్తర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం '120 బహదూర్' . 1962లో జరిగిన భారత్–చైనా యుద్ధం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ మూవీని రజనీష్ దర్శకత్వం వహిస్తుండగా.. పరమ వీర చక్ర పురస్కార గ్రహీత మేజర్ సైతాన్ సింగ్ భాటి పాత్రలో ఫర్హాన్ అక్తర్ నటించబోతున్నాడు. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తుంది. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేశారు మేకర్స్. భాగ్ మిల్కా భాగ్ తర్వాత ఫర్హాన్ అక్తర్ మరోసారి బయోపిక్ చేస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

-----------------------

# పృథ్వీరాజ్‌ను వదిలి షారూఖ్‌కు అవార్డా

## జాతీయ చలనచిత్ర అవార్డులపై విమర్శలు



జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో ఉత్తమ నటుడి ఎంపికపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. 2023లో విడుదలైన సినిమాలకు గాను ఉత్తమ నటుడుగా బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, ఉత్తమ సపోర్టింగ్ నటుడిగా విజయ రాఘవన్, బెస్ట్ సినిమాగా భగవంత్ కేసరి సినిమాలు అవార్డ్స్ అందుకున్నాయి. అలాగే వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించింది నేషనల్ అవార్డ్స్ జ్యూరీ. అయితే ఈ అవార్డ్స్ నేషనల్ జ్యూరీకి తలనొప్పులు తెచ్చింది. 2023 బెస్ట్ యాక్టర్ గా జావాన్ సినిమాకు గాను షారుక్‌కు ఈ అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అదే ఏడాదిలో మళయాళంలో పృథ్వి రాజ్ సుకుమారన్ హీరోగా ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. ఈ సినిమాలో పృథ్వి రాజ్ నటనకు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. వాస్తవంగా చూస్తే ఆడుజీవితంలో పృద్వి రాజ్ సుకుమారన్ నటన అద్భుతంగా ఉంటుంది. బ్రతుకు తెరువుకు దుబాయ్ వెళ్లిన ఓ సామాన్యుడు అక్కడ ఎడారిలో అనుభవించిన నరకం అనుభవించే క్యారక్టర్ లో పృద్వి రాజ్ అద్భుతంగా నటించాడు. ఇక జవాన్ సినిమాలో షారుక్ నటన గొప్పగా ఏమి ఉండదు. ఓ రొటీన్ రెగ్యులర్ కమర్షియాల్ సినిమాలో ఎలా ఉంటుందో అలా ఉంటుంది. ఈ విషయమై నేషనల్ జ్యూరీని ప్రశించగా జ్యూరీ సభ్యుడు ప్రదీప్ నాయర్ స్పందించారు. ఆడు జీవితంలో పృథ్వీరాజ్ సుకుమారన్ నటన ఆర్టిఫిషయల్ గా ఉంటుంది. సహజత్వ లేదని జ్యూరీ ఛైర్‌పర్సన్ అశుతోష్ గోవారికర్ తో పాటు సహా జ్యూరీ సభ్యులు పలువురు భావించడంతో పృథ్వీరాజ్ కు అవార్డు దక్కలేదని తెలిపారు. ఈ వ్యాఖ్యలపై నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు. స్వప్రయోజనాల ముందు ఎంతటి అద్భుతమైన నటన కనబరించిన ఇలానే ఉంటుందని కామెంట్స్ వినిపిస్తున్నాయి.